
Universal

UNIVERSAL CORPORATION



# నిజాయతి సమగ్రతతో నాయకత్వం
# ప్రవర్తనా నియమావళి

# యూనివెర్సల్ ప్రపంచవ్యాప్త అనుసరణ ప్రోగ్రాం

మనము చిత్తశుద్ధితో, మన అనుసరణా విధానాలకు అనుగుణంగా ప్రవర్తిస్తున్నా మని యూనివెర్సల్ ప్రపంచవ్యాప్త అనుసరణ ప్రోగ్రాం నిశ్చయపరుస్తుంది. యూనివెర్సల్ తమ పబ్లిక్ వెబ్‌సైట్ లో ఒక అనుసరణ పేజీని సృష్టించి, ఆ అనుసరణ పేజీని 16 భాషలలో అందుబాతులో ఉంచింది. అనుసరణ గురించి మరింత తెలుసుకోవడానికి దయచేసి మా అనుసరణ పెజిని సందర్శించండి:

www.universalcorp.com/compliance

# యూనివెర్సల్ అనుసరణ హాట్ లైన్

యూనివెర్సల్ అనుసరణ హాట్ లైన్ ను ప్రపంచంలో ఎక్కడనుండైనా సంప్రదించవచ్చు. పూర్తి ప్రపంచవ్యాప్త అనుసరణ ఫోన్ లిస్టు ఈ నియమావళి చివరిలో ఇవ్వబడినది మరియు దానిని యూనివెర్సల్ యొక్క అనుసరణ వెబ్‌సైట్ లోను చూడవచ్చు.

ఆన్-లైన్: www.ethicspoint.com లేదా www.universalcorp.com/compliance

అనుసరణ హాట్ లైన్ వారములో 7 రోజులూ మరియు రోజులో 24గంటలూ అందుబాటులో ఉంటుంది. అనుసరణ హాట్ లైన్ కు నివేదిస్తున్న ఎవరూ తమ పేరు గాని లేదా ఇవారిని గుర్తించగల ఇతర సమాచారం ఏది కూడా ఇవ్వవలసిన అవసరం లేదు మరియు కాలర్ ఐడి లేదా రికార్డింగ్ పరికరం ఏది కూడా వాడబడదు.

# ప్రపంచవ్యాప్త అనుసరణ బృందం

Harvard B. Smith
ప్రధాన అనుసరణా అధికారి

Scott J. Bleicher
Catherine H. Claiborne
Benjamin S. Dessart
Airton L. Hentschke
Johan C. Kroner
Wushuang Ma
Shauna Mullan-Smith
Patrick J. O'Keefe
McKeen Starke
James S. Stubbs
Preston D. Wigner

+1 804 359 9311 (రిచ్మాండ్, వర్జీనియా, యుఎస్ఏ) కు కాల్ చేయడం ద్వారానో లేక ప్రధాన అనుసరణా అధికారికి compliance@universalleaf.com కి ఇ-మెయిల్ చేయడం ద్వారానో మీరు అనుసరణ కమిటీ యొక్క ఏ సభ్యులునైనా సంప్రదించవచ్చు. compliance@universalleaf.com కు చేశే ఇ-మెయుల్ లు అనామదేయం కావు అని దయచేసి గమనించండి.

# అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్

యూనివెర్సల్ లంచాలు ఇవ్వదు. మేము అవినీతికి సంబంధించిన అన్ని చట్టాలకు మరియు యూనివెర్సల్ విధానాలకు అనుగుణంగా అన్ని సమయాలలోనూ నడుచుకుంటాము. మా అవినీతి నిరోధక అనుసరణ మాన్యువల్ లో అవినీతి-నిరోధకానికి సంబంధించిన విధానాలు ఉంటాయి మరియు వాటిని www.universalcorp.com/compliance లో అనుసరణ పేజిని సందర్శించి చూడవచ్చు.

Universal
UNIVERSAL CORPORATE COMPLIANCE



# యూనివెర్సల్ కార్పరేషన్ కుటుంబానికి చెందిన ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లకు సందేశం

ప్రియమైన Universal కుటుంబసభ్యులారా:

Universalలో, మన పరిశ్రమ 100 ఏళ్ల విజయవంతమైన చరిత్ర మరియు నాయకత్వం గురించి మేము గర్విస్తున్నాం. మనం కొత్త అవకాశాలు మరియు కొత్త వ్యూహాలతో ఒక వైవిధ్యభరితమైన, గ్లోబల్ అగ్రి ప్రొడక్ట్స్ కంపెనీగా ఎదిగాం. రాబోయే 100 సంవత్సరాల్లో మనం ఏమి సాధించగలం అనే దాని గురించి ఉత్సుకతగా ఎదురు చూస్తున్నాము.

మన చరిత్ర మరియు మన భవిష్యత్తు అనేది న్యాయవర్తన పట్ల నిబద్ధతపై రూపొందించబడ్డాయి. ఈ ప్రవర్తనా నియమావళి, న్యాయవర్తన పట్ల మన నిబద్ధతను ప్రతిబింబించేలా అత్యుత్తమ నైతిక ప్రమాణాలను ఏర్పరుస్తుంది. మా ప్రధాన విలువలలో ఒకటిగా, న్యాయవర్తన అనేది మన ఎలా పనిచేస్తాం, మనం మన వ్యాపారాన్ని ఎలా నిర్వహిస్తాం మరియు మన ఆస్తులు మరియు డేటాతో ఎలా వ్యవహరిస్తాం అనే విషయంలో ముందుకు నడిపిస్తుంది. Universalలో భాగం కావడం అంటే ఏమిటి అనే దాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

మన ప్రవర్తనా నియమావళిని అర్థం చేసుకోవడంలో మేం మన సమాజాలు, వాటాదారులు, ఖాతాదారులు మరియు ప్రతిఒక్కరికి రుణపడి ఉంటాం. సరైన పని ఏంటో మనకు స్పష్టంగా తెలిసినప్పుడు నైతిక నిర్ణయాలు తీసుకునేలా, అలాగే మనకు తెలియనప్పుడు ప్రశ్నలు అడిగేలా నిర్ధారించడానికి ఇది సహాయపడుతుంది. మన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండే ఏదైనా కార్యకలాపాన్ని చూసినప్పుడు, దాని గురించి గళం విప్పాలని కూడా ఇది మనకు గుర్తు చేస్తుంది.

Universalకు మద్దతు ఇస్తున్నందుకు మరియు న్యాయవర్తనకు మద్దతు ఇస్తున్నందుకు మీకు ధన్యవాదాలు. వ్యాపారం చేయడానికి ఇది సరైన మార్గం, మరియు ఇది సరైన పని.

భవదీయుడు,

Preston D. Wigner
ఛైర్మన్, అధ్యక్షుడు మరియు ప్రధాన నిర్వాహణా అధికారి



# విషయ పట్టిక



1

## సాధారణ సమాచారం


- సందేశం ........................................................ పేజి. 01
- ఈ నియమావళి ఎవరికి వర్తిస్తుంది ........................ పేజి. 04
- ఈ నియమావళిని పాటించకపోతే ........................ పేజి. 04
- ప్రతికార-నిరోధక విధానం ........................ పేజి. 04
- ఏమి చేయాలి ........................................ పేజి. 04
- సహకారం ........................................................ పేజి. 05
- అనుసరణ కమిటీ ................................................ పేజి. 06
- ముఖ్య అంశాలు ................................................ పేజి. 06




2

## నిజాయతి సమగ్రతతో పని చేయడం


- విచక్షణ మరియు వేధింపు నుండి విముక్తి ................ పేజి. 09
- ఆరోగ్యం, భద్రత, మరియు పర్యావరణం .................... పేజి. 09
- సామాజిక భాద్యత ................................................ పేజి. 10




3

## నిజాయతి సమగ్రతతో వ్యాపారం నిర్వర్తించడం


- ఇతరులతో పోటీపడడం మరియు న్యాయమైన లావాదేవీలు ........................................ పేజి. 12
- లంచగొండితనం ఉండరాదు .................................... పేజి. 12
- బహుమతులు మరియు వినోదము ........................ పేజి. 13
- వ్యాపార ఆంక్షలు మరియు బహిష్కరణలు ................ పేజి. 14




4

## నిజాయతి సమగ్రతతో సమాచారం మరియు సంపదలను నిర్వర్తించడం



- ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఉండరాదు .................................... పేజి. 17
- పరస్పర విరుద్ధ ఆసక్తులు ఉండరాదు ........................ పేజి. 17
- సమాచారం మరియు ఆస్తులను రక్షించడం ................ పేజి. 18
- నివేదించడం; పుస్తకాలు మరియు రికార్డులు; అకౌంటింగ్ కంట్రోల్స్ ................................................ పేజి. 19




5

## అనుబంధం


- టోల్-ఫ్రీ నెంబర్ జాబితా ........................................ పేజి. 21




## ఈ నియమావళి ఎవరికి వర్తిస్తుంది

నైతికతతో కూడిన ప్రవర్తనను పెంపొందించడానికి మరియు నైతిక విలువల ప్రమాణాలతో అనుసరణను ప్రోత్సహించడానికి మరియు అనైతిక ప్రవర్తన మరియు చట్టవిరుద్ధ ప్రవర్తనలను నివేదించడం మరియు కొన్ని నైతిక ప్రమాణాలు, యూనివెర్సల్ విధానాలు మరియు వర్తించే చట్టాల ఉల్లంఘనలను నివేదించడం వంటికి వీలు కల్పించడానికి యూనివెర్సల్ కార్పరేషన్ యొక్క పాలక మండలి డైరక్టర్లు ఈ ప్రవర్తనా నియమావళిని అమలుచేస్తున్నారు. ప్రతి ఒక్కరు కూడా చట్టాన్ని అన్సరించాలి అనేది నిజమైనప్పటికి, ఈ నియమావళి దానిని విస్తరించి మరింత ఉన్నత ప్రమాణాలను మనము పాటించేలా చేస్తుంది. ఈ నియమావళి యూనివెర్సల్ సంస్థలలోని అందరు ఉద్యోగులు, అధికారులు మరియు డరక్టర్లకు నేరుగా వర్తిస్టుంది. అంతే కాకుండా, జాయింట్ వెంచర్ భాగస్వాములు, విక్రయ యేజెంటులు మరియు ఇతరల ముందు ఆయా సంస్థలకు ప్రాతినిత్యం వహించే కొన్ని మూడవ పక్షాలు ఒప్పందం ప్రకారం ఈ నియమావళిని పాటించవలసి ఉంటుంది. ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరక్టర్ ఈ నియమావళికి, యూనివెర్సల్ విధానలకు మరియు వర్తించే స్థానిక, రాష్ట్రీయ మరియు దేశీయ చట్టాలు మరియు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించడం వారి వారి భాద్యత. ఈ నియమావళి లో “యూనివెర్సల్” అనే పదం వాడినప్పుడల్లా, అది యూనివెర్సల్ కార్పరేషన్ మరియు దాని సమాహం లోని సంస్థలను సూచిస్తుంది.

## ఈ నియమావళిని పాటించకపోతే

ఏ వ్యాపరంలోనైనా చట్టం మరియు నైతిక వ్యాపర పద్ధతి ప్రకారం వ్యక్తులు కలిసి పనిచేయాలంటే హేతుబద్ధమైన ప్రవర్తనా నియమాలు అవసరమవుతాయి. తమ ప్రతి ఉద్యోగి కూడా చట్టానికి నైతికతకి అనుగుణంగా ప్రవర్తిచాలని యూనివెర్సల్ ఆశిస్తుంది. ఈ నియమావళికి ఏ ఉల్లంఘున జరిగినా తగు క్రమశిక్ష చర్య తీసుకోబడుతుంది. క్రమశిక్ష సమస్యల యొక్క తీవ్రత లేదా తరచుదనం బట్టి మౌఖిక లేదా వ్రాతపూరిత హెచ్చరిక, సస్పెన్షన్, క్రమశిక్ష చర్య, ప్రొబేషన్, నగదు జరిమానా మరియు/లేదా యూనివెర్సల్ తో ఉద్యోగి యొక్క సంబంధాన్ని రద్దు చేయడం అవసరం కావచ్చు. అధనంగా, ఈ నియమావళికి లేదా ఇతర యూనివెర్సల్ విధానాలకు కట్టుబడి ఉండడంలో ఒద్యోగి విఫలమైతే, ఆ విషయం ఇన్సెన్టివ్ లేదా పనితీరు ఆధారిత పరిహారంతో సహా ప్రమోషన్ మరియు జీతము నిర్ణయాలలో మరియు పరిగణనలోకి తీసుకోబడవచ్చు. ఎటువంటి క్రమశిక్షణ చర్య మరియు/లేదా నివారణ చర్య తీసుకోవాలనే విషయంలో యూనివెర్సల్ కే ఏకైక విచక్షణాధికారం కలదు.

## ప్రతికార-నిరోధక విధానం

ఈ నియమావళి యొక్క సంభావిత ఉల్లంగ్ఘనలను నివేదించవలసిన కర్తవ్యం ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్ కు ఉంటుంది, అందుమూలానా ప్రవర్తనను పరిశీలించడానికి మరియు తగు చర్య తీసుకోవడానికి యూనివెర్సల్ కి వీలు కలుగుఉంది.

చట్టం లేదా యూనివెర్సల్ విధానాల ఉల్లంఘునకు సంబంధించి వాస్తవ సమాచారం ఇచ్చే ఏ ఒకరి మీదా కూడా యూనివెర్సల్ కుటుంబంలో ఎవరూ ఎటువంటి ప్రతికూల చర్యను తీసుకోరు. ఈ నియమావళి యొక్క సంభావిత ఉల్లంఘునల గురించి సదుద్దేశంతో నివేదించేవారి పై లేదా ప్రశనలు అడిగే వారి పై **ఏ విధమైన** ప్రతికార చర్యలను యూనివెర్సల్ భరించదు. **ఎవరైనా** ప్రతికారం తీసుకున్నా లేదా తీసుకోవడానికి ప్రయత్నించినా వారి పై క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుంది. తమ పై ప్రతికారం తీసుకున్నారని ఎవరైనా భావిస్తే, వారు వెనువెంటనే ఈ నియమావళి యొక్క “ఏమి చేయాలి” అనే విభాగంలో ఇచ్చిన సూచనలను పాటించాలి.

## ఏమి చేయాలి

అందరు ఉద్యోగులు, అధికరులు మరియు డైరెక్టర్లు ఈ నియమావళిని చదివి అర్థం చేసుకోవాలి మరియు ఈ నియమావళిని ఉల్లంఘున జరిగినట్లు వారు విశ్వసించే ఏదైనా చర్య లేదా సంఘటన జరిగితే, తప్పక వాటిని నివేదించాలి. అందరు ఉద్యోగులు, అధికరులు మరియు డైరెక్టర్లు దీనిలో ఉన్న విధానాలు, నియమాలు మరియు మార్గదర్శకాలను తప్పక గుర్తించి అనుసరించాలి.

ఈ నియమావళి యొక్క వర్తింపు గురించి మీకు ఏదైనా ప్రశ్నలు ఉంటే, వాటికి సమాధానాలు కొరకు అడగడం మీ భాద్యత. ఈ నొయమావళిలో పేర్కొన్న ఆశయాల గురించి యూనివెర్సల్ చిత్తశుద్ధితో ఉంది. ఈ నియమావళి సరిగ్గా అర్థం కాకపోవడం అనేది ఉల్లంఘునకు ఒక కారణముగా పరిగణించబడదు.

ఈ నియమావళికి సంబంధించి ఏదైనా ప్రశనలు అడగడానికి లేదా ఏదైనా ఉల్లంఘునను నివేదించడానికి 5 పేజిలో ఉన్న



“తీసుకోవలసిన చర్యలకు సూచనలు” బాక్సు సూచిస్తుంది. ఆ పరిస్థితిలో మీకు చేయడానికి వీలైనది మీరు చేయండి. జాబితాలో ఉన్న ఎవరినైనా మీరు సంప్రదించినప్పుడు, వారి స్పందన స్పష్టంగా లేదనో అసంపూర్తిగా ఉందనో మీర్కు అనిపిస్తే, జాబితాలోని వేరే ఎవరినైన సంప్రదించండి. ఉద్యోగి లేదా నివేదించేవారు కావాలనుకుంటే, ఈ విధానం క్రింద నివేదికలను అనామదేయంగా సమర్పించవచ్చు.

చివరిగా, మీరు www.universalcorp.com యూనివెర్సల్ ఇంటర్నెట్ సైట్ లోని సూచనలను పాటించి యూనివెర్సల్ కార్పరేషన్ పాలక మండలి డైరెక్టర్లను (ప్రధాన స్వతంత్ర డైరెక్టర్ సహా) కూడా సంప్రదించవచ్చు.

ఈ నియమావళిలో మీ ప్రశ్నలన్నిటికి సమాధానాలు లేకపోవచ్చు. అంతే కాక, ఈ నియమావళిలో పేర్కొని పరిస్థితి మీకు ఎదురవ్వచ్చు. ఆ పరిస్థితులలో, పైన పేర్కొన్న రిసోర్సులను ఉపయోగించి సహాయం తీసుకోమని మిమ్మల్ని మేము గట్టగా కోరుతున్నాము.

## సహకారం

చట్టం అమలు చేసే సంస్థలు మరియు ప్రభుత్వ సంస్థలతో సంపూర్ణంగా సహకరించడం యూనివెర్సల్ యొక్క విధానం. అయితే మా సహకారాన్ని సమన్వయపరచడంలో కొన్ని సార్లు మన న్యాయ నిపుణులను అనుమతించవలసి ఉంటుంది. తాను ఒక చట్ట అమలుచేసే వ్యక్తి అనో ప్రభుత్వ అధికారి అనో పేర్కుంటూ ఎవరైనా మిమ్మల్ని యూనివెర్సల్ కుటుంబం యొక్క ఏయొక్క కంపెనికి సంబంధించి మీ ఇంట్లోనో కార్యాలయంలోనో సంప్రదిస్తే, మరియు అలా చేయడానికి తనకు హక్కు ఉందని చూపడానికి అతని/ఆమె వద్ద ఎటువంటి ఆధారమూ లేకపోతే, దయచేసి ఇలా చేయండి (a) మీరు మరియు కంపెని ప్రభుత్వ దర్యాప్తులో సహకరించడానికి కోరుకుంటున్నట్లు ఆ వ్యక్తికి తెలియచేయండి (b) ఆ వ్యక్తి యొక్క బిజనస్ కార్డు లేదా సంప్రదింపు వివరాలను అడగండి (c) ఆ విషయాన్ని చర్చించడం కొరకు మీ కంపెని న్యాయసలహాదారులు సంబంధిత ప్రభుత్వ యేజెన్సీని వెంటనే సంప్రదిస్తారని చెప్పండి (d) మర్యాదతో తప్పుకోండి. ప్రభుత్వ అధికారులు తమకు తగిన అధికారం ఉందని తెలియచేసే తగు ఆధారాలు చూపితే (శోధాకు వారంట్ లేదా కోర్ట్ ఆర్డర్ వంటివి) “తెల్లవారు రెయిడ్లు” చేసి పత్రాల ప్రతుల్ని వారు స్వాధీనం చేసుకోవచ్చు. అట్టి పరిస్థితిలో, వారికి అధికరమున్న పత్రాలను మీరు వారికి అందించవచ్చు కాని వారితో ముఖ్య విషయాల పై చర్చలు జరపకూడదు. తాను ఒక చట్ట అమలుచేసే వ్యక్తి అనో ప్రభుత్వ అధికారి అనో పేర్కుంటూ ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే, మీరు వెంటనే

## తీసుకోవలసిన చర్యలకు సూచనలు

- మీ సూపర్వైజర్ తో గాని వేరొక సూపర్వైజర్ తో గాని మాట్లాడండి.
- ప్రాంతీయ అనుసరణ బృందం యొక్క సభ్యునితో మాట్లాడండి లేదా యూనివెర్సల్ యొక్క ప్రధాన అనుసరణ అధికారి లేదా కార్పొరేట్ అనుసరణ కమిటీ సభ్యునితో +1 804 359 9311 (రిచ్మాండ్, వర్జీనియా,యుఏస్ఏ) కు కాల్ చేయడం ద్వారా మాట్లాడండి, లేదా ప్రధాన అనుసరణ అధికారికి compliance@universalleaf.com ఇ-మెయిల్ చేయండి;
- +1 804 359 9311 (రిచ్మాండ్, వర్జీనియా, యుఏస్ఏ) కు కాల్ చేయడం ద్వారా చట్ట విభగంలో ఎవరితోనైనా మాట్లాడండి;
- +1 804 359 9311 (రిచ్మాండ్, వర్జీనియా,యుఏస్ఏ) కు కాల్ చేయడం ద్వారా మానవ వనురుల విభగంలో ఎవరితోనైనా మాట్లాడండి; మరియు/లేదా
- యూనివెర్సల్ అనుసరణ హాట్లైన్ ను రోజులో 24 గంటలూ, వారంలో 7 రోజులూ ఏ సమయములోనైనా సంప్రదించండి.
    - ◊ **ఇంటర్నెట్ ద్వారా:** www.ethicspoint.com లేదా www.universalcorp.com/compliance
    - ◊ **ఫోన్ ద్వారా:** లోపలి కవర్ లోని సూచనలను చూదండి లేదా యూనివెర్సల్ యొక్క అనుసరణ పేజిలోని ప్రపంచవ్యాప్త ఫోన్ లిస్టింగ్ ను చూడండి.

యూనివెర్సల్ న్యాయ విభాగములో ఎవరినైనా సమొప్రదించాలి.
అంతే కాక, మీ కంపెని యొక్క న్యాయసలహాదారులను కూడా మీరు సంప్రదించాలి.

## అనుసరణ కమిటీ

యూనివెర్సల్ కార్పరేషన్ పాలక మండలి డైరెక్టర్లు రిచ్‌మాండ్, వర్జీనియా యుఎస్ఏ లోన్ని సెనియర్ మేనేజ్‌మెంట్ లతో ఒక అనుసరణ కమిటీని ఏర్పాటు చేశారు మరియు దానికి ప్రధాన అనుసరణ అధికారి నేతృత్వం వహిస్తారు. ఈ అనుసరణ కమిటీ, యూనివెర్సల్ యొక్క విధానాలు, ప్రోగ్రాంలు మరియు పద్ధతులను పర్యవేక్షించడంలో పాలక మండలికి మరియు యూనివెర్సల్ యాజమాన్యానికి సహాయపడుతుంది. అనుసరణ కమిటీ యూనివెర్సల్ బదకకో అనుసరణ ప్రోగ్రాంలను సమీక్షించి మూల్యాంకనం చేసతుంది మరియు దాని అనుసరణ ప్రోగ్రాం నిర్వహణను పర్యవేక్షిస్తుంది మరియు ముఖ్యమైన అముసరణ ప్రమాదాకాశాలను నియంత్రణలను పరిగణిస్తుంది మరియు పలక మండలి కేటాయించే ఇతర కార్యక్రమాలను చేపడుతుంది. యూనివెర్సల్, అనుసరణ కమిటీకి సహాయం చేయడం కొరకు మరియు కొన్ని అనుసరణ ప్రశ్నలు పరిష్కరించడంలో సంబంధిత ప్రాంతీయ లేదా వ్యాపార యూనిట్ లకు సహాయపడే కొరకు ప్రాంతీయ అనుసరణ బృందాలను కూడా స్థాపించింది. అనుసరణ కమిటీ లేదా అనుసరణ అంశాలకు సంబంధించి ఏ ప్రశ్నలనైనా మీరు ప్రాంతీయ అనుసరణ బృందం లేదా అనుసరణ కమిటీ యొక్క ఏ సభ్యుడినైనా మీరు సంప్రదించవచ్చు లేదా ఈ నియమావళి యొక్క "ఏమి చేయాలి" విభాగం ప్రకారం ప్రధాన అనుసరణ అధికారిని సంప్రదించవచ్చు. అనుసరణ కమిటీ మరియు ప్రాంతీయ అనుసరణ బృందాల సభ్యుల వివరాలు ఈ నియమావళి యొక్క లోపలి కవర్ లో ఇవ్వబడినది.

## ముఖ్య అంశాలు

**ఈ నియమావళి ప్రత్యేకం కాదు:** ఈ కోడ్, యూనివెర్సల్ యొక్క ప్రతి విధానమును కలిగి లేదు అలాగే విధానల అన్ని వివరాలను కలిగి లేదు మరియు వివరించిన అంశాల యొక్క నిర్దిష్ట పద్ధతులను కలిగి లేదు. యూనివెర్సల్ విధానలకు అదనంగా, మీ కంపెని కూడా విధానాలు మరియు పద్ధతులను కలిగి ఉండవచ్చు. కాలక్రమేణా, యూనివెర్సల్ లేదా మీ కంపెని బహుశా క్రొత్త విధానాలను పద్ధతులను సృష్టించవచ్చు లేదా ప్రస్తుత విధానాలను పద్ధతులను మార్చవచ్చు. అందరు ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు వారికి పంపిణీ చేసిన విధానాలను పద్ధతులను అర్థం చేసుకోవాలి, మరియు ఏదైనా క్రొత్త లేదా మార్చిన విధానాలను పద్ధతులను తెలియచేసినప్పుడు వాటిని పాటించాలి.

**స్థానిక చట్టాలతో విరుద్ధాలు: అందరు ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు చట్టానికి లోబడి ఉండాలి.** ఈ నియమావళిని పాటించడం మీ దేశపు చట్టాలకు ఉల్లంఘనకు ధారి తీస్తుందంటే, అప్పుడు మీరు మీ స్థానిక చట్టాలనే పాతించి, ఈ పరస్పర విరుద్ధం గురించి యూనివెర్సల్ న్యాయ విభాగానికి నివేదించాలి. స్థానిక సంప్రదాయం లేదా విధానం ఈ నియమావళిని ఉల్లంఘిస్తె, ఈ నియమావళినే పాటించాలని యూనివెర్సల్ ఆశిస్తుంది, దాని మూలానా యూనివెర్సల్ కు వ్యాపరపరంగా నష్టం కలిగినప్పటికి.

**ఉద్యోగ ఒప్పందం కాదు:** ఈ నియామవళిలో ఉన్న ఏది కూడా ఎవరికీ ఉద్యోగానికి ఒప్పందం కాదు మరియు ఎవరితోనూ ప్రస్తుతం అమలులో ఉన్న ఉద్యోగ నియమ నిభంధనలను మార్చడం లేదు.

**మూడవ పక్షాలు:** ఈ నియామవళి మరియు అనేక వర్తించే చట్టాల ప్రకారం, మీరు గాని మీ కంపెని గాని మీ తరఫున ఒక మూడవ పక్షాన్ని పనిలో పెట్టుకుంటే, ఆ మూడవ పక్షం చేసే పనులు మీరు చేసినట్లుగానే భావించబడతాయి, వాటిని మీరే చేశినట్లు పరిగణించబడతయి. ఈ నియమవళిని గాని చట్టాన్ని గాని ఉల్లంఘించడానికి గాని మీరు లేదా మీ కంపెని ఒక మూడవ పక్షాన్ని పనిలో పెట్టకూడదు. మూడవ పక్షాలను నియమించడం మరియు వారి కార్యకలాపాలను పర్యవేక్షించడనికి సంబంధించి అదనపు విధానాలను పద్ధతులను యూనివెర్సల్ యొక్క **అవినీతి-నిరోధక మాన్యువల్** మరియు దానికి సంబంధించి మీ కంపెని లేదా యూనివెర్సల్ జారీ చేశిన **ప్రమాణక ఆపరేటింగ్ పద్ధతులను** యూనివెర్సల్ పంపిణీ చేశింది. ఆ విధానాలను పద్ధులను కూడా పాటించాలి. మీ మూడవ పక్షాల పట్ల మీ కర్తవ్యం గురించి మీకు ఏదైనా సందేహం ఉంటే, అనుసరణ కమిటీ లేదా ప్రాంతీయ అనుసరణ బృందం సభ్యులు ఎవరినైనా లేదా న్యాయ విభాగం సభ్యులుని సంప్రదించండి.

**మినహాయింపులు:** కొన్ని పరిమిత పరిస్థితులలో, ఈ నియమావళికి మినహాయింపుల కొరకు అభ్యర్ధనలను అనుసరణ కమిటీ పరిగణించవచ్చు. ఆ సందర్భాలలో, ఆ మినహాయింపులు చట్ట ఉల్లంఘనకు ధారి తీయకుండా ఉండడానికి అధనపు నియంత్రణలను అనుసరణ కమిటీ కోరవచ్చు. మినహాయింపులను, వర్తించే విధి విధానాలను అనుసరించి అనుసరణ కమిటీ లేదా అవసరమైతే పాలక మండలి డైరెక్టర్లు మాత్రమే ఇవ్వగలరు. ఉదాహరణకు, యూనివెర్సల్ కార్పరేషన్ అధికారులకు, డైరెక్టర్లకు మినహాయింపులను పాలక మండలి డైరెక్టర్లు లేదా ఒక బోర్డు కమిటీ మాత్రమే ఇవ్వగలదు మరియు వాటిని బహిరంగంగా వెల్లడించాలి.

**మార్పులు:** ఈ నియమావళిని ఏ సమయములోనైనా సమీక్షించవచ్చు మరియు ఎప్పటికప్పుడు సవరించబడవచ్చు. ఈ నియమావళికి చేయబడే మార్పులను ఎప్పటికప్పుడు మీకు యూనివెర్సల్ అందిస్తుంది. ఈ నియమావళి యొక్క తాజా వెర్షన్ ఎల్లప్పుడూ యూనివెర్సల్ వెబ్‌సైట్ www.universalcorp.com/compliance లో అందుబాటులో ఉంటుంది మరియు ముద్రించిన ప్రతులు ఉచితంగా లభిస్తుంది, దానికి ప్రధాన అనుసరణ అధికారిని గాని అనుసరణ కమిటీ లేదా మీ ప్రాంతీయ అనుసరణ బృందం సభ్యుని గాని లేదా మీ స్థానిక యాజమాన్యాన్ని గాని సంప్రదించండి.



ఈ నియమావళి యొక్క సంభావిత ఉల్లంఘనలను నివేదించవలసిన బాధ్యత ప్రతి ఉద్యోగి, అధికారిమరియు డైరెక్టర్ పై ఉంది, అప్పుడే ఆ ప్రవర్తనను పరిగణించి తగు చర్యలు తీసుకోవడానికి యూనివెర్సల్ అవకాశం కలుగుతుంది.



# నిజాయతి సమగ్రతతో పని చేయడం

విచక్షణ మరియు వేదింపు నుండి విముక్తి
ఆరోగ్యం, భద్రత, మరియు పర్యావరణం
సామాజిక భాద్యత

యూనివెర్సల్ లో మేము మా సహ ఉద్యోగులకు మరియు మేము పనిచేశే సమాజాలకు కట్టుబడి ఉన్నాము. మా కర్యాలయాలు మరియు సదుపాయాలు లోపల, మా సిబ్బంది సురక్షితంగాను గౌరవంగాను పనిచేశే వాతావరణం ఉండేలా మేము నిశ్చయపరుచుంటాము మరియు వారికి విచక్షణ మరియు వేదింపు లేకుండా చూసుకుంటాము. మా పనిస్థలము బయట, మాకు సహకరించే సమాజాల పట్ల మేము శ్రద్ధ వహిస్తాము మరియు మంచి సేవకులుగా వ్యవహరిస్తాము, సామాజిక బాధ్యత కలిగి ఉంటాము. పనితనంలో సామర్ధ్యం లేదా పని అవసరలాకంటే బధ్రత మరియు పర్యావరణ పరిరక్షణ మరింత ముఖ్యము. మా సిబ్బంది పట్ల మరియు మా సమాజాల పటల మాకున్న అంకితభవం మమ్మల్ని మరింత బలమైన కంపెనిగా నిలబెటుతుంది మరియు నియాయతి సమగ్రతతో పనిచేయడానికి మాకు వెన్నెముకలా ఉపకరిస్తుంది.



# నిజాయతి సమగ్రతతో పని చేయడం

మా సిబ్బంది పట్ల మరియు మా సమాజాల పటల
మాకున్న అంకితభవం మమ్మల్ని మరింత బలమైన
కంపెనిగా నిలబెటుతుంది

## విచక్షణ మరియు వేదింపు నుండి విముక్తి

పనిస్థలము విచక్షణ మరియు వేదింపు లేకుండా ఉండాలనదే యూనివెర్సల్ యొక్క సంకల్పం. జాతి, వర్ణం, లింగం, మతం, దేశీయత, వయస్సు, వైకల్యం లేదా వెటరన్ స్థితి వంటి వ్యక్తిగత అంశాల ఆధారంగా మేము ఎటవంటి విచక్షణను చూపము మరియు విచక్షణను అనుమతించము. మానవవనురులతో సంబంధమున్న అన్ని కర్యకలాపాలు, అనగా ఉద్యోగములో తీసుకోవడం, ప్రయోజనాలు, బదిలీలు, పరిహారం మరియు లే-ఆఫ్ లు అట్టి విచక్షణ లేకుండా జరుగుతాయి. ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు తమను తమ నైపుణ్యాలు, సామర్థ్యాలు మరియు పనితీరు ను బట్టి మాత్రమే మధింపు చేస్తారే తప్ప—వ్యక్త్రిగత గుణాల ఆధారంగా కాదని వారు తెలుసుకోవాలి.

ఇంకా, అందరు యూనివెర్సల్ ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లను మర్యాదగాను గౌరవంగాను చూస్తారు. లింగం, జాతి, వర్ణం, మతం, లింగం, దేశీయత, వయస్సు, వైకల్యం లేదా వెటరన్ స్థితి వంటి అంశాలకు సంబంధంచి ఎటువంటి వేధింపు, బెధిరింపు లేదా బలవంత పెట్టడం వంటివి లేని ఒక పనిస్థలమును మా ఉద్యోగులకు కలిగించడమే యూనివెర్సల్ యొక్క విధానం. అటువంటి ప్రవర్తనను మెము సహించము ఎందుకంటే అది మన అందరు సిబ్బంది పట్ల పరస్పర గౌరవం ఉండాలనే మన విధానానికి అది విరుద్ధం కనుక.

మా ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు అందరూ వేదింపు లేదా విచక్షణ పట్ల మా జీరో టాలరన్స్ అనే మా విధానాన్ని అర్థం చేసుకుని ఆచరించాలి.

## ఆరోగ్యం, భద్రత, మరియు పర్యావరణం

యూనివెర్సల్ కుటుంబం యొక్క ప్రతి సభ్యుని వ్యక్తిగత ఆరోగ్యం మరియు భద్రత యూనివెర్సల్ కు చాలా ముఖ్యము. సురక్షితమైన మరియు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని సృష్టించడం మరియు దానిని

## Q&A వేదింపు అంటే ఏమిటి?

**Q** నా కార్‌యాలయానికి ప్‌రక్‌కన ఉన్‌న మరొక కార్‌యాలయంలో ఉన్‌న నా సహ ఉద్‌యోగి ఒకరు ఇంటర్‌నెట్‌లో అశ్లీల సైటులను తరచు చూస్‌తూ ఉంటారు. పని నిమిత్‌తం అతనితో మాట్‌లాడడానికి అతని కార్‌యాలయానికి వెళ్‌ళినప్‌పుడు, నేను కూడా అప్‌పుడప్‌పుడు వాటిని చూడవల్‌సి వస్‌తుంది. దీని వలన నాకు చాలా అసౌకర్‌యంగా ఉంది. అయితే, ఇది వేదింపు అమతుందా?

**A** అమను, కార్‌యాలయంలో ఇంటర్‌నెట్‌లో అశ్లీల సైటులను చూడడం సహుద్‌యోగులకు అసౌకర్‌యమైనదే మరియు ఇది వేదింపు అమతుంది. ఇది కంప్‌యూటర్ ఉపయోగం గురించిన మా విధానానికి విరుద్‌ధం. వేదింపు పలు రూపాలలో ఉండవచ్‌చు. యూనివెర్‌సల్ దేనిని వేదింపు అని పరిగణిస్‌తుంది అనేదానికి కొన్‌ని ఉదాహరణలు ఇక్‌కడ ఇవ్‌వబడ్‌డాయి:

- ఒక వ్‌యక్‌తి యొక్‌క బట్‌టలు, శరీరం లేదా వ్‌యక్‌తిగత జీవితం గురించి అనుచిత వ్‌యాక్‌యలు చేయడం
- అవాంచనీయ లేదా వేదింపుతో కూడిన శారీరక స్‌పర్‌శలు
- బాధ కలిగించే నిక్‌నేమ్ లు పెట్‌టడం వాడడం
- అనుచిత హాస్‌యాలు లేదా అవాంచనీయ వ్‌యాఖ్‌యలు
- లైంగిక కార్‌యకలాపాలు, జాతి, ఛాయ, మతం, లింగం, దేశం, అంగవైకల్‌యం లేదా వెటరన్ స్‌థితి వ్‌యక్‌తి యొక్‌క ఉద్‌యోగం, పదోన్‌నతి, పనితీరు అంచనా, లేదా పని చేశే పరిస్‌థితులను ప్‌రభావితం చేసతుందని ఏదైనా సూచించడం.
- అవాంచనీయ వస్‌తుమలు లేదా చిత్‌రాలను చూపించడం
- ఇంటర్‌నెట్ ను అనుచితంగా ఉపయోగించడం, అవాంచనీయ ఇ-మెయిల్‌స్, జోక్‌కులు మరియు ఇ-మెయిల్ చర్‌చలు జరపడం వంటివి
- భయానికమైన లేదా ప్‌రతికూల వాతావరణమును సృష్‌టించే ప్‌రవర్‌తన

ఒకరి చర్‌య వేదింపు అమతుందా అని విషయం గురించి మీకు ఏవైనా ప్‌రశ్‌నలు ఉంటే, దయచేసి యూనివెర్‌సల్ న్‌యాయ విభాగం సభ్‌యులు ఎవరినైనా సలహా కొరకు సంప్‌రదించండి.

నిర్వర్తించే భాద్యత ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్‌కు ఉంది అనేది మా విధానం. ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్ యూనివెర్సల్ విధానానికి అనుగుణంగా తమ విధులను నిర్వర్తించాలి. వీటిలో కొన్ని భద్రత మరియి ఆరోగ్య నియమాలను పాటించడం, ప్రమాదాలను, ఘాయాలను, మరియు సురక్షతలేని పరికరాలు, ఆచరణలు, లేదా పరిస్థితులను నివేదించడం. భద్రతా ప్రమాణాలను ఎప్పటికీ విస్మరించరాదు లేదా వదిలిపెట్టరాదు. మన ఉత్పత్తి సదుపాయాలలో మరింత ఎక్కువ అవగాహన అవసరమవుతుంది. అంతే కాక, సురక్షితమైన మరియు ఆరోగ్యవంతమైన పని వాతావరణం అనగా హింస-రహిత పనిస్థలమని అర్థం. భయపెట్టడం లేదా హింసించడం వంటివి సహించుకోబడవు.

ఒక భాద్యతగల కార్పొరేట్ పౌరుడిగా పర్యావరణ అనుసరణ అనేది చాలా ముఖ్యము. గాలి, నీరు మరియు నేలలో కాలుష్యా పదార్థాలను కలపడాన్ని నిర్మూలించడానికి, తగ్గించడానికి లేదా నియంత్రించి పర్యావరణమును రక్షించడం కొరకు ప్రపంచవ్యాప్తంగా అనేక పర్యావరణ నియమ నిబంధనలు అమలుచేయడం జరిగింది. అన్ని పర్యావరణ చట్టాలను అనుసరించడం అనేది యూనివెర్సల్ యొక్క విధానం. ఈ చట్టాలు మరియు నియమనిబంధనలు చాలా క్లిష్టమైనవి మరియు వీటిలో లైసెన్సులు, అనుమతులు, నివేదికలు మరియు రికార్డులు పాటించడం వంటి నియమాలు ఉన్నాయి. యూనివెర్సల్ కుటుంబంలో పర్యావరణ నిపుణులు అందుబాటులో ఉన్నారు మరియు పర్యావరణ అనుసరణ గురించి ఏ ఉద్యోగికికైనా ఏదైనా ప్రశ్న లేదా అనుమానం ఉంటే, వారిని సంప్రదించాలి. మన భవనాలు మరియు చిరాస్తులు, పరికరాలు, ప్రక్రియలు మరియు ఉత్పత్తుల యొక్క పర్యావరణ అంశాల గురించి అందరు ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు అత్యున్నత వివేకమును ఉపయోగించాలి. ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్ తమ కార్యకలాపాలు మరియు తమ తోటి ఉద్యోగుల క్కార్యకలాపాలు పర్యావరణ అనుకూలాంగా ఉన్నాయని ఈ విధానమును అనుసరించి ఉన్నాయని నిశ్చయపరుచుకోవాలి.

## సామాజిక భాద్యత

మనం వ్యాపారం చేపటుతున్న అన్ని కార్యకలాపాలలో సామాజిక భాద్యత కలిగి ఉండాలనేదే యూనివెర్సల్ యొక్క సంకల్పం. మన కార్యకలాపాలన్నిటిలో సమర్థవంతమైన పర్యావరణ మరియు ఉద్యోగ-సంబంధిత ఆరోగ్యం మరియు భద్రతను నిశ్కయపరుచుకోవడం ద్వారా మంచి కార్పొరేట్ పౌరసత్వమును మనం ప్రదర్శిస్తూ ఉన్నాము. సహజ వనురులను పరిరక్షించడం మరియు పునరుద్ధించడానికి మేము మద్దతు పలుకున్నాము. ప్రపంచమంతట ఉన్న పొగాకు రైతులకు మంచి పంట యాజమాన్య పద్ధతులు పాటించాలని సలహా ఇస్తున్నాం. వీటిలో రైతు సామర్థ్యాన్ని పెంచడం కొరకు మరియు సహజ వనురులను సంరక్షించడం కొరకు మట్టి సంరక్షణ, చెట్లు పంచడం, పొగాకు రకం ఎంపిక, ఎరువులు వేయడం మరియు పురుగుమందులు వాడకం వంటివి ఉన్నాయి. మేము వ్యాపారకలాపాలు చేపటుతున్న ప్రాంతాలలో పెట్టుబడి పెట్టి ఉపాది కల్పించడానికి కృషి చేస్తున్నాం. మా సంస్థ యొక్క అన్ని స్థాయిలలోనూ పనికి విభిన్న వ్యక్తులను పనిలో పెట్టుకోవడానికి ప్రయత్నించడం కొనసగుస్తూనే ఉన్నాము. మేము ఏ స్థానిక చట్టాలకు విరుద్ధంగాను గౌవరమైన మరియు ఆమోదించబడ్డ ఉద్యోగ సాంప్రదాయలకు విరుద్ధంగాను బాలకార్మికలను పనిలో పెట్టుకోవడం లేదు మరియు మేము కార్యకలాపాలు సాగిస్తున్న దేశాలలో పొగాకు రైతులను అలాగే చేయమని ప్రోత్సహిస్తున్నము. వర్తించే అన్ని చట్టాలకు మా అందరు సిబ్బంది కట్టుబడి ఉంటారనేదానిలో మేము చాలా ధృడసంకల్పంతో ఉన్నాము మరియు ఈ నియమావళితో సంపూర్ణ అనుసరణ పాటించవలసిన భాద్యత వారి పై ఉంది.

## Q&A ఆరోగ్యం మరియు భద్రత

**Q** నేను అకౌంటింగ్‌లో ఉన్నాను. నా కార్యాలయం మన ప్రాసెసింగ్ సదుపాయాల ప్రక్కనే ఉంది. నా కార్ వాద్దకు నేను నడిచి వెళ్తున్నప్పుడు, ఒక పరికరంలో ముదురు ఆరంజి రంగు భద్రత గార్డు కనపడలేదు అయితే, ఆ పరికరం పూర్తి వేగంతో నడుస్తూ ఉంది. దీని గురించి నేను ఎవరికైనా చెప్పాలా?

**A** అవును. ఈ విషయాన్ని ఎవరో ఒకరి ధృష్టికి తీసుకువెళ్ళడం మీ భాద్యత. సురక్షితమైన పని స్థలమును నిర్వహించడానికి మీరు కూడా భాద్యులే మరియు సురక్షితలేని పరిస్థితులను మనం చూసినప్పుడు వాటిని నివేదించడానికి మనమందరికి భాద్యత ఉంది. ఈ విషయంలో, మీరు ఆ సదుపాయం యొక్క సూపర్వైజ ధృష్టికి తీసుకువెళ్ళాలి, అప్పుడే అనతో ఆమే దానిని సరిచేయగలరు.

# నిజాయతి సమగ్రతతో వ్యాపారం నిర్వర్తించడం



ఇతరులతో పోటీపడడం మరియు న్యాయమైన లావాదేవీలు
లంచగొండితనం ఉండరాదు
బహుమతులు మరియు వినోదము
వ్యాపార నియంత్రణలు మరియు బహిష్కరణలు

యూనివెర్సల్ లో మేము మా కస్టమర్లకు అందించే ఉత్పత్తులు మరియు సేవల యొక్క ఉన్నత నాణ్యత పట్ల సగౌరవంగా ఉన్నాము. ఆ ఉత్పత్తులు మరియు సేవలతో పాటు మా వ్యాపారాన్ని నిజాయతితోనూ, న్యాయంగాను నిర్వర్తించాలనే మా ప్రతిజ్ఞ ఉంది. మన కస్టమర్లతో, మన పోటీదారులతో మరియు ఇతర మూడవ పక్షాలతో వ్యవహరించినప్పుడు, నియంత్రణా అధికారులు మరియు ఇతర ప్రభుత్వ ప్రతినిధులతో సహా, నిజాయతి సమగ్రతతో ఉండాలి. అన్యాయమైన పోటీ, లంచగొండితనం లేదా ఇతర చట్టవ్యతిరేక లేదా అనైతిక పనుల ద్వారా మేము మా వ్యాపారాన్ని చేయము. వ్యాపారంలో విజయం సాధించాలంటే, మనము మన వ్యాపారాన్ని నిజాయతి సమగ్రతో నిర్వరించాలవలసిన అవసరం ఉంది.



# నిజాయతి సమగ్రతతో వ్యాపారం నిర్వర్తించడం

వ్యాపారంలో విజయం సాధించాలంటే, మనము మన వ్యాపారాన్ని నిజాయతి సమగ్రతో నిర్వరించాలవలసిన అవసరం ఉంది

## ఇతరులతో పోటీపడడం మరియు న్యాయమైన లావాదేవీలు

మనం వ్యాపారం చేశే ప్రతి ప్రాంతములోను పోటీ కి సంబంధించి స్థానిక చట్టాలు ఉన్నాయి, ఇవి పోటీకి సంబంధించి మనం ఏవి చేయవచ్చు మరియు ఏవి చేయకూడదని నిర్ధారిస్తాయి. ఈ చట్టాలు చాలా సార్లు సరిగ్గా అర్ధం కాకుండా ఉంటాయి మరియు కొన్ని సార్లు మేము వ్యాపారం చేశే మరొక చోట ఉన్న చట్టాలకు విరిద్ధంగా ఉంటాయి.

ప్రపంచవ్యాప్తంగా పోటీకి సంబందించిన చట్టాలు అర్ధం కావడానికి కష్టంగా ఉంటాయి కనుక, ఈ అంశంలో యూనివెర్సల్ విధానం సరళమైనది: మేము అన్ని సమయాలూ న్యాయంగాను నియాయతిగాను పోటీ పడతాము. దీనికి అర్ధం ఏమంటే, వర్తించే అన్ని పోటీ చట్టాలకు మేము కట్టుబడి ఉంటాము, మరియు చాలా సార్లు చట్టం యొక్క అవసరాలకంటే ఎక్కువగానే పాటిస్తాం.

మా ఉత్పత్తులు మరియు సేవల వెనుక మెము సగర్వంగా నిలబడతాం మరియు మేము న్యాయంగాను నిజాయతిగాను పోటీ చేశామనే తృప్తితో మేము వాటిని మా కస్టమర్లకు అందిస్తాం.

న్యాయంగాను నిజాయతిగాను పోటీ చేయడం అంటే, అన్ని సమయాలలోనూ మేము గట్టిగాను స్వతంత్రంగాను చట్టపరమైన ప్రతి మార్గంలోను పోటీ పడతామను అర్ధం. యూనివెర్సల్ న్యాయ విభాగం యొక్క ముందస్తు అనుమతి లేకుండా మా పోటీదారులతో మేము ఎటువంటి ఒప్పందాలు గాని ఏర్పాట్లు గాని చేసుకోము. ఎట్టి పరిస్థితిలోను, ధర, కస్టమర్లు, మార్కెట్లు, విక్రయ నియమాలు, సేవలు లేదా పోటీకి ఏదైనా ఇతర సున్నితమైన లేదా ముఖ్యమైన

## Q&A పోటీ

**Q** నా సహోద్యోగి ఒకామె మన పోటీ సంస్థలో పనిచేస్తుంది. మన రెండు కంపెనీలు సప్లై చేస్తున్న ఒక కస్టమర్తో రాబోయే ఒక పెద్ద టెండర్ గురించి నన్ను అడగడానికి నాకు కాల్ చేసింది. కస్టమర్తో మన మార్కెట్ షేర్ కు భంగం రాకుండా మనం బిడ్ ధర గురించి చర్చించుకుందామని సూచించింది. ఆమెతో దీని గురించి మాట్లాడడం సబబేనా?

**A** మన ప్రతిపాదిత ధర గురించి ఒక పోటీదారుతో మాట్లాడడం ఎప్పుడుకూడా సరికాదు. ధరలు స్వతంత్రంగా నిర్ణయించబడాలి —వేరే ఎవరి ధరల గురించి తెలియకుండా. ఈ సందర్భంలో, ఆ పోటీధారు కంపెని ఉద్యోగితో మీరు ఇకపై ఎటువంటి సంప్రదిమ్పులు జరపకూడదు. బదులుగా, మీరు వెంటనే యూనివెర్సల్ న్యాయ విభాగమును సంప్రదించాలి.

అంశాలలో పోటీదారులతో ఎటువంటి ఒప్పందం గాని అవగాహన గాని చేసుకోము.

అంతే కాకుండా, న్యాయంగాను నిజాయతిగాను పోటీ చేయడం అంటే పోటీదారులే లేకుండా చేయడం, ఒక ఫలాన పోటీదారుని తప్పించడం లేదా మార్కెట్ లో ధరలను నియంత్రించడం వంటివి చేయబోము. అట్టి కార్యకలాపాలను మేము చేయము మరియు అట్టి కార్యకలాపాలను చేయడానికి వేరే ఎవరికైనా సహాయం చేయము.

యూనివెర్సల్లో, మేము మాతో వ్యాపారం చేశే ప్రతి ఒక్కరితోను అతని/ఆమె స్వేచ్చను గౌరవిస్తూ నిజాయతిగా న్యాయంగా వ్యవహరిస్తాము. ఇది కేవలం కస్టమర్లకు మాత్రమే కాదు; మాతో వ్యాపారం చేశే ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్ యూనివెర్సల్ కస్టమరలు,సప్లైయర్లు, పోటీదారులు మరియు మనం వ్యాపరం చేశే ఇతర మూడవ పక్షాలతో నిజాయతిగా న్యాయంగా వ్యవహరించాలి. మానిపులేట్ చేయడం, దాచడం, గోప్య సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, వాస్తవాల విషయంలో అబద్దాలు చెప్పడం, లేదా ఇతర అనుచిత వ్యహరాము ద్వారా ఎవరినైన అన్యాయంగా వాడుకోవడం వంటివి చేయకుండా ప్రతి ఉద్యోగి, అధికారి మరియు డైరెక్టర్ నిషేదించబడ్డారు. అలా కాకుండా, మనం ఎల్లప్పుడూ మన విధులు నిర్వర్తిస్తున్నప్పుడు నిజాయతిగాను మరియు బహిరంగాను ఉండాలి.

## లంచగొండితనం ఉండరాదు

యూనివెర్సల్ లో, ఒక సరళమైన నియమం ఉంది: **మేము లంచం ఇవ్వము.**

యూనివెర్సల్ దృష్టిలో "లంచం" అనగా యూనివెర్సల్ తో వ్యాపారం చేశే నిర్ణయం తీసుకోవడానికి ప్రలోభ పెట్టడానికి ఆఫర్ చేయబడే, ఇస్తామని హామి ఇవ్వబడే లేదా ఇవ్వబడే విలువకలిగినది ఏదైనా. దీనిలో క్రొత్త వ్యాపరం పొందడం, ప్రస్తుతం ఉన్న వ్యాపారమును అట్టిపెట్టుకోవడం లేదా వేరే ఏదైనా అనుచిత అనుకూలం పొందడం ఉన్నాయి. యూనివెర్సల్ లో, ఎవరికి లంచం ఇవ్వడాన్ని మేము అనుమతించము.

**యూనివెర్సల్ ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు మరియు మన తరఫున పనిచేసటున్న ఏదైనా మూడవ పక్షాలు ఎవరికి లంచం లాగా పరిగనించబడే దేనినైనా ఇవ్వడం ఖచ్చితంగా నిషేధించబడినది.**

అట్టి పనులు యూనివెర్సల్ యొక్క విధానానికే వ్యతిరేకం కాకుండా, అవి యు.ఎస్. విదేశీ అవినీతి పద్ధతుల చట్టం (ఎఫ్ సి పి ఏ) క్రింద లేదా ఇతర దేశాల యొక్క ఇతర చట్టాల క్రింద కూడా యూనివెర్సల్ కుటుంబానికి చెందిన కంపెనీలకు వ్యక్తులకు తీవ్ర సమస్యను సృష్టిస్తుంది. ఈ అవినీతి నిరోధక చట్టాలు ఉల్లంఘునలు ఖైదు, గణనెయమైన జరిమానాలు మరియు ఇతర శిక్షలకు ధారి తీయవచ్చు. మన వ్యాపారం ఉన్న ప్రతి దేశములో లేదామన కస్టమర్లున్న దేశములో లంచానికి వ్యతిరేకంగా చట్టాలున్నాయి. లంచాన్ని పట్టించుకోని లేదా క్షమించే స్థానిక వ్యాపార పద్ధతులను పట్టించుకోవద్దు; వర్తించే మొత్తం సిబ్బంది ఈ నియమావళిలోను యూనివెర్సల్ యొక్క **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** (యూనివెర్సల్ వెబ్సైట్ www.universalcorp.com/compliance లో అందుబాటులో ఉన్నది) లోను పేర్కున్న విధానాలను పద్ధతులను తప్పక పాటించాలి.

లంచం పలు రూపాలలో ఉంటుంది — కేవలం నగదు మాత్రమే కాదు. ఈ విధానం ప్రకారం విలువగల దేనినైనా (బహుమతులు, వినోదం, ప్రయాణ ఖర్చులు, అనుచితమైన అనుకూల వ్యాపార ఏర్పాట్లు వంటివి) ఎవరికైనా లంచాం లాగా ఆఫర్ చేయడం, ఇస్తామని హామి ఇవ్వడం లేదా ఇవ్వడం నిషేధం.

మీరు లేక మీ కంపెని మీ తరఫున ప్రభుత్వంతో గాని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థతో గాని ఒక మూడవ పక్షాన్ని నియమిస్తే, ఈ నియమావళి యొక్కప్రతిని మీరు వారికి అందచేయాలి మరియు మీకు లేదా మీ కంపెనికి సేవలు అందించడంలో ఈ నియమవళిని తప్పక అనుసరించాలని వారికి తెలియచేయాలి. ఒక మూడవ పక్షం లంచం ఇచ్చినా లేక ఆఫర్ చేశినా ఈ నియమావళి క్రింద మీరే భాధ్యత వహించాలి, కొన్ని సందర్భాలలో లంచం గురించి మీకు తెలియకపోయినా లేక మీరు దానిని అంగీకరించకపోయినా సరె. ఈ చట్టపరమైన ప్రమాదమును ఎదుర్కొనుటం కొరకు యూనివెర్సల్ యొక్క **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** ప్రకారం మీరు తగు నిఘు పాటించాలి, ఒప్పంద భద్రతలను అమలు చేయాలి మరియు కొన్ని మూడవ పక్షాలకు పర్యవేక్షణా సాధనాలను ఉపయోగించాలి.

మీ స్థానిక రాజకీయవేత్తలకు మీరు మద్దతుగా సహాయం చేయవచ్చా అనేదాని పై మీకు ప్రశ్నలు ఉండవచ్చు. ఉద్యోగులు, అధికారులు లేదా డైరెక్టర్లు వ్యక్తిగతంగా తమ స్వంత ఇష్టం మేరకు రాజకీయ ప్రక్రియలో పాల్గొనడాన్ని యూనివెర్సల్ నిరుత్సాహపరచదు, వారి ఇష్టానుసారం పక్షాలకు లేదా అభ్యర్థలకు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడం కూడా చేయవచ్చు. అయితే యునైటెడ్ స్టేట్స్ బయట యూనివెర్సల్ కంపెనీలు రాజకీయ విరాళాలు చేయరాదు కాని మీరు వ్యక్తిగతంగా చేశే విరాళాలు యూనివెర్సల్ తరఫున ఏదైనా ప్రభుత్వ చర్యకు ప్రతిఫలంగా ఉండేటట్టు ఒప్పంధం లేక అవగాహన పై ఎప్పుడు కూడా ఆధారపడరాదు. ధాతృత సంస్థలకు, సమాజాలకు లేదా సామాజిక భద్యత ప్రాజెక్టులకు విరాళాలు ఇచ్చినప్పుడుకూడా ఇదే జాక్రత్తలు పాటించాలి, ముఖ్యంగా ఆ కార్యక్రమం చేశేవారు ప్రభుత్వంతో సంబంధుమున్నన వారైతే. వీటిలో ఉన్న ప్రమాదవకాశాలు ధృష్ట్య, ఇట్టి విరాళాలు యూనివెర్సల్ యొక్క **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** లో పేర్కున్న విధంగా తప్పక ఆమోధించబడాలి.

## Q&A లంచం

**Q** నెను ఒక కొత్త విక్రయ యేజెంటుతో సంప్రదిస్తునాను. ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ఒక సిగరెట్టు ఉత్పత్తి సంస్థకు వికయానికి సహాయం చేయడానికి ఆ విక్రయ యేజెంటు 15% కమీషన్ అడుగుతున్నారు. ఈ ప్రాంతాలలో మామూలుగా కమీషన్ 2% నుండి 5% వరకే ఉంటుంది. అంతే కాకుండా, ఆ విక్రయ యేజెంటు సగం కమీశన్ ను ముందుగానే చెల్లించాలని అడుగుతున్నారు. ఇది సరైనేదానా?

**A** మీరు కమీషన్ కు ఒప్పుకునే ముందు యూనివెర్సల్ న్యాయ విభాగం సలహా తీసుకోవాలి మరియు **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** లో పేర్కున్న పధ్ధతులను తప్పక పాటించాలి. ఆ యేజెంటు అడగడంలో చాలా సమస్యలు ఉన్నాయి మరియు ఆ సమస్యలకు అర్ధం ఏమంటే ఆ యేజెంటు వ్యాపారం దక్కించుకోవడం కొరకు కమీషన్లో కొంత భాగమును లంచం లాగా ఇవ్వడం జరగవచ్చు. అసాధరణమైన అధిక కమీషన్ రేటుకి మరియు ముందస్తు కమీషన్ చెల్లింపుకి న్యాయమైన వ్యాపార కారణం ఉంటే తప్ప, ఈ లావాదేవి సరైనది కాదు.

## బహుమతులు మరియు వినోదము

యూనివెర్సల్ లో, కొన్ని సార్లు మనం విందులు, వినోదాలు, బహుమతులు మరియు ఇతర అంశాలను వ్యాపార మర్యాద నిమిత్తం మన కస్టమర్లు, సప్లయర్లు మరియు ఇతరులతో ఇచ్చిపుచ్చుకుంటూ ఉంటాం, ఇది మనం వ్యాపారం చేశేవారితో మంచి వ్యాపార సంబంధం పెంపొందించే కొరలు గుడ్విల్ కొరకు చేస్తాం. అయితే ఇటువంటి వ్యాపార మర్యాదలు కొన్ని సార్లు సముచితం కావు. వ్యాపార మర్యాదలు ఎప్పుడుకూడా సముచితంగా ఉండాలని నిశ్చయపరుచుకోవడం కొరకు ఈ నియమావళి మరియు **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** లోని "బహుమతులు, ప్రయాణం మరియు ఆతిధ్యం" విధానం తగిన సూచనలు మరియు మార్గదర్శకాలను ఇస్తాయి.

ఒక వ్యాపార మర్యాదను ఒప్పుకోవడం క్రింది సందర్భాలలో తప్ప ఎప్పుడుకూడా సముచితం కాదు:

- అది మంచి వ్యాపార సాంప్రదాయముతో సరిపోతుంది;
- అది గుడ్విల్ ను పెంపొందించటం కొరకే తప్ప ఒక ఫలాన వ్యాపార నిర్ణయాని చేయడం కొరకో లేదా సానుకొల్లంగా స్పందించడం కొరకో ఉండకూడదు;
- అది లంచం కాకూడదు మరియు సముచితం కాదనే అభిప్రాయాన్ని అది కలగచేయకూడదు;

- వర్తించే స్థానిక చట్టాలు మరియు సమంజసమైన స్థానిక సాంప్రదయం ప్రకారం అది సమంజసమైన మరియు సముచితమిన విలువ కలిగినది అయి ఉండాలి మరియు సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి;
- ఈ మర్యాదను పొందేవారు మామూలుగా తీసుకోని ఒక నిర్ణయాన్ని తీసుకునేలా అతనికి/ఆమెకు ఒక నైతికబాధ్యతను ఇది సృష్టించకూడదు;
- ఈ మర్యాద బహిర్గతం చేయబడతే, అది యూనివెర్సల్ కు ఇబ్బందికరంగా ఉండకూడదు; మరియు
- ఇది యూనివెర్సల్ ఉద్యోగి యొక్క వ్యక్తిగాత ప్రయోజనాలకు యూనివెర్సల్ యొక్క అత్యుత్తమ ప్రయోజనాలకు మధ్య విరుద్ధంగా ఉండకూడదు.

అంతే కాకుండా, మినాయింపులు లేని కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. ఒక వ్యాపార మర్యాదను అందించే ముందు ఈ సిద్ధాంతాలను మీరు తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. క్రిందవి ఎట్టి పరిస్థితిలోనూ చేయరాదు:

- లంచం ఇవ్వడం లేదా తీసుకోవడం
- నగదు లేదా నగదు సమానమైనవి ఇవ్వడం లేదా తీసుకోవడం;
- చట్ట వ్యతిరేక వ్యాపార కార్యక్రమాలలో పాల్గొనడం; లేదా
- యూనివెర్సల్ తో వ్యాపారం చేశే సంస్థలనుండి లేదా వ్యాపారం చేయాలనుకునే సంస్థల నుండి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏదైనా అడగడం.

ప్రభుత్వ అధికారులతో లేదా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలతో సంప్రదింపులు జరిపేచేటప్పుడు, వ్యాపార మర్యాదలు ఇవ్వడం లేదా అందుకోవడం గురించి మరి కొన్ని అధనపు నిబంధనలు మరియు నియంత్రణలు ఉన్నాయని గుర్తించడం కూడా ముఖ్యము. ఒక వ్యాపార వాతావరణంలో సరైనదిగా ఒప్పుకోబడేవి అదే ప్రభుత్వంతో సంబంధమున్నవారితో సంప్రదింపులు జరిపేటప్పుడు తప్పవ్వొచ్చు లేదా చట్ట వ్యతిరేకం కూడా అవ్వవచ్చు. ఏ ప్రభుత్వ అధికారులకు లేదా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలు లేదా వారి ఉద్యోగులకు ఏటువవంటి వ్యాపార మర్యాదలు ఇవ్వరాదు మరియు వారినుండి తీసుకోరాదు, అవి **అవినీతి-నిరోధక అనుసరణ మాన్యువల్** లో పేర్కొన్న విధానాలు మరియు పద్ధతులు ప్రకారం ముందుగానే ఆమోదించబడతే తప్ప.

## వ్యాపార ఆంక్షలు మరియు బహిష్కరణలు

మన పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా ప్రధాన సంస్థగా ఉన్న మనం, కొన్ని దేశాలు, సంస్థలు లేదా వ్యక్తులతో వ్యాపారం చేయడం పై ఆంక్షలు లేదా నిషేదాలు విధించే చట్టాలను నిబంధనలను గౌరవించాలి. ఈ చట్ట నిభంధనలలో యు.ఎస్. వ్యాపార ఆంక్షలు, ఎగుమతి నియంత్రణలు, మరియు బహిష్కరణ-వ్యతిరేక చట్టాలతో పాటు యూనివెర్సల్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతర దేశాలు లేదా ఐక్యరాజ్య సమితి అమలు చేశే వ్యాపార ఆంక్షలు, ఎగుమతి నియంత్రణలు ఉన్నాయి. యూనివెర్సల్ కుటుంబానికి చెందిన పలు సభ్యులు ఈ ఆంక్షలకు లోబడి ఉంటాయి ఎందుకంటే, వారికి యు.ఎస్. తో లేదా యూనివెర్సల్ తో లావాదేవీల సంబంధాల ఉంటాయి కనుక. ఉదాహరణకు, యు.ఎస్. మీదగా పేపర్‌వర్క్ చేసతున్న యు.ఎస్. బ్యాంకులు, లేదా ప్రపంచంలో ఎక్కడో ఉన్న ఇక యు.ఎస్. పౌరుడు నుండి సహాయం తీసుకోవడం వంటి లావాదేవీలకు కూడా ఈ ఆంక్షలు వర్తిస్తాయి.

ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా మరియు ఆయుదాల తయారి మరియు పంపిణీ సహా ఇతర ఆక్షలు విధించబడిన కార్యకలాపాలలో పాల్గొంటున్న ఆంక్షలు విదించబడిన దేశాలు లేదా పక్షాలతో సంబంధమున్న నియమిత పక్షాలు మరియు సంస్థలతో కొన్ని లావాదేవీలను యు.ఎస్. చట్టాలు నిషేదిస్తున్నాయి లేదా వాటి పై ఆంక్షలు విదిస్తున్నాయి. ప్రస్తుతం యు.ఎస్. ప్రభుత్వం ఆంక్షలు విదించిన కొన్ని నియంత్రణలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

**సంపూర్ణ ఆంక్షలు: క్యూబా, ఇరాన్, సుడాన్**

- నియంత్రణలు యు.ఎస్. కంపెనీలకు, వారి విదేశీ శాఖలకు, కార్యాలయాలకు, మరియు ఉద్యోగులకు వర్తిస్తాయి; యు.ఎస్.పౌరులు మరియు శాశ్వత నివాసస్తులకు, వారు ఎక్కడ ఉన్నా లేదా ఎవరి వద్ద ఉద్యోగంలో ఉన్నా; మరియు బౌతికంగా యు.ఎస్. లో ఉన్న వ్యక్తులకు వరిస్తాయి.
- క్యూబాపై నియంత్రణలు ఒక యు.ఎస్ సంస్థ ఆధీనంలో ఉన్న లేదా నియంత్రణలో ఉన్న యు.ఎస్-కాని సంస్థలకు లేదా యు.ఎస్. పౌరలకు లేదా శాశ్వత నివాసిస్తులకు వర్తిస్తాయి.
- దేశముతో, ప్రభుత్వముతో, లేదా ప్రజలతో ప్రత్యక్ష లేదా పరోక్ష వ్యాపారం/లావాదేవీలు ఉండరాదు.
- నియంత్రణలు వర్తించే ఎవరితోనూ వ్యాపార/లావాదేవీలకు సహాయం చేయరాదు.
- లావాదేవీలో యు.ఎస్. సిస్టంలు లేదా ఆస్తులు (నిదులు, కంప్యూటర్ సర్వెర్లు. మొ.) వాడరాదు.
- స్పెషల్ లైసెన్స్ లేకుండా ఏ వ్యక్తిగాని కంపెని గాని, వారు ఎక్కడ ఉన్నా సరె, యు.ఎస్. వస్తువులను ఈ దేశాలకు సరఫరా చేయడానికి స్పెషల్ ఆర్డర్ చేయరాదు.

**యు.ఎస్. అంశాలకు సంబంధించిన ఆంక్షలు: ఉత్తర కొరియా, సిరియా**

- అనేక యు.ఎస్. వస్తువలను సరఫరా చేయడానికి వీలు లేదు; విలువలో 10% కంటే ఎక్కువ యు.ఎస్. కంటెంట్ ఉన్న యు.ఎస్.కాని వస్తువులను సరఫరా చేయరాదు.

**పాక్షిక ఆంక్షలు: మియాన్మార్ (బర్మా)**

- బర్మా వస్తువులు యు.ఎస్. కి దిగుమతి చేయరాదు; ఏ యు.ఎస్. వ్యక్తి కూడా ఆర్థిక సేవలను బర్మాకి ఎగుమతి చేయకూడదు లేదా బర్మా లో గాని బర్మావనురుల నుండి లాబాలు అర్జించే బర్మా-కాని సంస్థలలో పెట్టుబడి పెట్టరాదు.
- నిషేదించబడిన లావాదేవీలకు ఏ యు.ఎస్. వ్యక్తి కూడా సదుపాయం కల్పించకూడదు.

ఈ చట్టాలు క్లిష్టమైనవి మరియు తరచూ మారుతూ ఉంటాయి, అందువలన పై తెలిపిన దేశాలలో ఉన్న విదేశీ సంస్థలు లేదా పక్షాల తో ఎటువంటి వ్యాపారం చేయాలన్న లేదా లావాదేవీలు చేపట్టాలన్నా, దానికి ముందు యూనివెర్సల్ న్యాయ విభాగమును సంప్రదించడం ముఖ్యము.

వ్యాపార ఆంక్షలకు సంబంధించిన ఈ చట్టాలను గౌరవించడంతో పాటు, మనకు వర్తించే బహిష్కరణ-వ్యతిరేక చట్టాలను కూడా యూనివెర్సల్ కుటుంబం గౌరవించాలి.

యు.ఎస్. గౌరవించని విదేశీ బహిష్కరణలకు మద్ధతుగా పరిగణించబడే కొన్ని చర్యలను చేయడానికి యు.ఎస్. చట్టం యూనివెర్సల్ కార్పరేషన్ ని నిషేధిస్తుంది, అరాబ్ యొక్క ఇస్రెయిల్ బహిష్కరణతో సహా. నిషేధించబడిన చర్యలలో కొన్ని, ఎగుమతి లావాదేవీలకు సంబంధించి నెగటివ్ లేదా "బ్లాక్‌లిస్ట్" సెర్టిఫికేషన్లను జారీ చేయడం, లెటర్స్ ఆఫ్ క్రెడిట్ లేదా షిప్పింగ్ ఏర్పాట్లు, వ్యాపార సంబంధాలు మరియు అసోసియేషన్ల గురించి ప్రశ్నావళీలకు లేక ఇతర మార్గాలలో స్పందించడం మరియు బహిష్కరణకు గుర్రైన లేదా బ్లాక్‌లిస్ట్ చేయబడిన సంస్థతో వ్యాపారం చేయడానికి నిరాకరించడం వంటివి నిషేఢించబడిన చర్యలలో ఉన్నాయి. ఈ నిషేధాలు యూనివెర్సల్ కుటుంబానికి ఏదైనా యు.ఎస్. పాత్ర ఉన్నప్పుడు వర్తిస్తాయి. యూనివెర్సల్ కుటుమానికి చెందిన ఎవరైనాఅంతర్జాతీయు బహిష్కరణలో పాల్గొనడానికి లేదా సహకరించడానికి అంగీకరించిన ఎడల (యు.ఎస్. పాత్ర ఉన్న లేకపోయినా), యూనివెర్సల్ కార్పరేషన్ పై యునైటేడ్ స్టేట్స్ పన్ను జరిమానాలు కూడా విధించబడవచ్చు. ఈ బహిష్కరణ-వ్యతిరేక చట్టాల అనుసరణ గురించిన వివరణాత్మక సూచనలు యూనివెర్సల్ యొక్క న్యాయ మరియు పన్ను విభాగాలు అందిస్తాయి మరియు ఈ క్లిష్టమైన అంశం పై ఏదైనా ప్రశ్న ఉంటే, వెంటనే వారిని సంప్రదించాలి.



యూనివెర్సల్'s ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు, మరియు మన తరఫున పనిచేశే ఏవైనా మూడవ పక్షాలు లంచం అని పరిగణించబడడానికి ఆస్కారమున్న దేనిసైనా ఎవరికైనా ఇవ్వడం ఖచ్చితంగా నిషేధించబడినది.



# నిజాయతి సమగ్రతతో సమాచారం మరియు సంపదలను నిర్వర్తించడం

ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఉండరాదు
పరస్పర విరుద్ధ ఆసక్తులు ఉండరాదు
సమాచారం మరియు సంపదలను రక్షించడం
నివేదించడం; పుస్తకాలు మరియు రికార్డులు; అకౌంటింగ్ కంట్రోల్స్

మన వద్దనున్న సమాచారం మరియు అస్తులకు మనం మంచి రక్షణ కల్పిస్తామను అనేక మంది మన మీద ఆధారపడతారు. యూనివెర్సల్ యొక్క అస్తులను సమాచారమును యూనివెర్సల్ ప్రయోజనాలకే తప్ప మన స్వంత ప్రయోజనాలకు వాడము అని చాలా మంది నమ్ముతారుమరియు వారిలో కొందరు మన షేర్‌హోల్డర్లు, ఉద్యోగులు, కస్టమర్లు మరియు సప్లయర్లు. యూనివెర్సల్ యొక్క అస్తులను సమాచారమును న్యాయమైన వ్యాపార ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలి - అస్తులను సమాచారమును స్వలాభాలకు ఉపయోగించడం, యూనివెర్సల్ తో పోటీ పడడానికి వాడడం, లేదా ఇతర అనైతిక ఉద్దేశాలకు వాడడం ఖచ్చితంగా నిశేధించబడినది. నిజాయతి సమగ్రతతో సమాచారం మరియు సంపదలను నిర్వర్తించడం మన పై ఆధారపడే వాళ్ళు మన పై ఉంచిన నమ్మకాన్ని పెంచుతుంది మరియు మనల్ని శక్తివంతమైన కంపెనిలా చేస్తుంది.



# నిజాయతి సమగ్రతతో సమాచారం మరియు సంపదలను నిర్వర్తించడం

యూనివెర్సల్ యొక్క అస్తులను సమాచారమును న్యాయమైన వ్యాపార ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలి

## ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఉండరాదు

బయట యునివర్సల్ కుటుంబంలో ఇతరులకి తెలియని మన వ్యాపార సమాచారం గురించి మనము తరచుగా తెలుసుకుంటాము. అటువంటి వ్యాపార సమాచారం మనకి అధీనం చేయబడుతుంది, మరియు మనము మనకి ఉన్న ప్రత్యేకమైన జ్ఞానం మన వ్యక్తిగత లాభానికి లేదా ఇతరుల వ్యక్తిగత లాభాన్ని అనుమతించడానికి ప్రయోజనంగా వాడుకోము. యునివర్సల్ పాలసీ ప్రజలకు అందుబాటులో లేని మెటిరీయల్ ఇన్‌ఫర్మేషన్ గురించి అవగాహన ఉన్నప్పుడు ఉద్యోగులు, అధికారులు, మరియు డైరెక్టర్లతో సహా ఎవరిసైనాసరే యునివర్సల్ సెక్యూరిటీస్‌లో ట్రేడింగ్ చేయటం నుంచి వారిని నిషేధిస్తుంది. “మెటిరీయల్ ఇన్‌ఫర్మేషన్” అనేది, అనుకూలమైనదైనా లేదా ప్రతికులమైనా, యునివర్సల్ సెక్యూరిటీస్ కొనవచ్చా, అమ్మవచ్చా, లేదా ఉంచుకోవచ్చా అనే ముఖ్యమైన నిర్ణయాన్ని ఆలోచించడానికి, లేదా సెక్యూరిటీస్ యొక్క మార్కెట్ ధరపైన సంభావ్య ప్రభావం ఉంటుందేమే అనుకునేందుకు సహేతుకంగా వ్యక్తులు ఆలోచించడానికి దోహదపడే సమాచారం. దీనర్థం మీరు యునివర్సల్ సెక్యూరిటీస్‌లో మాత్రమే ట్రేడ్ చేయకూడదనే కాకుండా, అలానే ఇంకోరు యునివర్సల్ సెక్యూరిటీస్‌లో ట్రేడ్ చేయడానికి కూడా సమాచారం ఇవ్వకూడదని. ఇలాంటి కార్యాచరణలో పాల్గొనడం యునివర్సల్ పాలసీని ఉల్లంఘించడమే కాకుండా చట్టవిరుధము కూడా, మరియు యునివర్సల్ దీనితో నిష్కర్షగా వ్యవహరిస్తుంది. ఒకవేళ సమాచారం ప్రజానికానికి అందుబాటులో ఉందా లేక ఇది మెటిరీయల్ మాత్రమేనా అనేదాని గురించి మీకేవైనా సందేహాలు ఉంటే, మీరు యునివర్సల్ యొక్క న్యాయ విభాగాంలో ఎవరిసైనా సంప్రదించాలి.

ఈ పాలసీ మనకి వ్యాపార వ్యవహారాలు ఉన్న కంపెనీలు అంతేకాకుండా, మన వినియోగదారులు లేదా పంపిణీదారుల వంటివారి గురించిన సమాచారానికి కూడా విస్తరిస్తుంది. ప్రజలకు అందుబాటులో లేని మూడో పక్ష మెటిరీయల్ ఇన్‌ఫర్మేషన్ గురించి మీకు అవగాహన ఒకవేళ ఉంటే మీరు మూడో పక్షం యొక్క సెక్యూరిటీస్‌లో ట్రేడింగ్ చేయడం నుంచి నిషేధిచబడతారు. యునివర్సల్ వద్ద, మేము వినియోగదారులు, పంపిణీదారులు, మరియు ఇతర వ్యాపార సంభందాల నుంచి స్వీకరించే సున్నితమైన సమాచారాన్ని మా స్వంత సమాచారాన్ని చూసినంత జాగ్రత్తగానే చూస్తాము.

ఇన్‌సైడర్ ట్రేడింగ్ గురంచి మరింత సమాచారం కోసం, దయచేసి **యునివర్సల్'స్ ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆఫ్ సెక్యూరిటీస్ అండ్ సెక్షన్ 16 రిపోర్టింగ్ పాలసీ** ని చూడండి.

## పరస్పర విరుద్ధ ఆసక్తులు ఉండరాదు

యూనివెర్సల్ లో, మన వ్యాపార నిర్ణయాలను వ్యక్తిగత ఆసక్తుల కొరకు కాకుండా కేవలం యూనివెర్సల్ యొక్క ఉన్నత ప్రయోజనాల కొరకే తీసుకొని ఆ నిర్ణయాల యొక్క నిజాయతి సమగ్రతను కాపాడాలి. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత ఆసక్తులు యూనివెర్సల్ యొక్క ఆసక్తుల మధ్య పరస్పర విరుద్ధం కలిగితే లేదా కలిగేలా అనిపిస్తే, “పరస్పర విరుద్ధ ఆసక్తులు” ఏర్పడుతుంది. విరుద్ధాలు వివిధ సందర్భాలలో కలగవచ్చు మరియు కొన్ని సార్లు తెలియకుండా లేదా అనుకోకుండా కలగవచ్చు.

ఒక వ్యక్తి కొన్ని చర్యలు తీసుకున్నప్పుడు ఒక విరుద్ధ పరిస్థితి కలగవచ్చులేదా అతనిని/ఆమెని సమర్ధవంతంగా తటస్తంగా

## Q&A ఇన్‌సైడర్ ట్రేడింగ్

**Q** నేను సంప్రదిస్తున్న మన కస్టమర్ ఒక పబ్లిక్ గా ట్రేడ్ అవుతున్న కంపెని మరియు ఆ కంపెని షేర్లు న్యూ యార్క్ స్టాక్ ఎక్స్‌చేంజ్ లో లిస్ట్ చేయబడ్డాయి. ఆ కంపెని స్టాక్ కొన్ని కొనాలని అనుకుంటున్నాను ఎందుకంటే, ఆ స్టాక్ ఈరోజు ధరలో మంచి విలువ గలది అని నేను అనుకుంటున్నాను, నేను ఆ కంపెనితో చాలా నిశితంగా పని చేస్తున్నాను ఎందుకంటే వారి ముకఖ్యమైన లొకేశన్ లో నెనే వారికి పొగాకు సరఫరా చేస్తున్నాను. కస్టమర్తో నాకున్న కాంటాక్టుల ద్వారా నేను ఒక సమాచారం తెలుసుకున్నాను, ఏమంటే, ఒక కీలక ప్రదేశములో వారు వారి కార్యకలాపాలలను విస్తరించడం కొరకు వారి పాలక మండలి డైరెక్టర్లు భారీగా క్యాపిటల్ వ్యయం చేయబోతున్నరాని తెలుసుకున్నాను. నేను ఏమి చేయాలి?

**A** ఈ సమాచారం ప్రకారం, మీరు వారి స్టాక్ ని కొనరాదు. మీ వద్ద ఉన్న సమాచారం పెట్టుబడి పెట్టే ప్రజలకు ముఖ్యమైన సమాచారం కాని అది ఇంకా బహిరంగపరచబడలేదు. ఆ సమాచారం ప్రజలకు బహిరంగంగా అందుబాటులోకి వచ్చేవరకు వారి స్టాక్ ను మీరు కొనడం సముచితం కాదు. కస్టమర్ల స్టాక్ ను కొనే ముందు మీరు ఈ నియమావళి యొక్క”పరస్పర విరుద్ధ ఆసక్తులు ఉండరాదు” విభాగమును ఎందుకంటే పరస్పర విరుద్ధ సంబావ్యం కావచ్చు.

పని చేయనివ్వకుండా ఆసక్తులు కలిగి ఉన్నప్పుడు ఆ పరిస్థితి కలగవచ్చు. ఉదాహరణకు, వ్యాపార మర్యాదలను ఇచ్చిపుచ్చుకోవడంలో సంభావిత విరుద్ధాలను ఈ నియమావళి యొక్క "బహుమతులు మరియు వినోదం" విభాగం వివరిస్తుంది. ఒక వ్యక్తి, లేదా అతని లేదా అమె కుటుంబ సభ్యులకు యూనివెర్సల్ లో అతని లేదా అమె హోదా వలన ఏదైనా అనుచిత వ్యక్తిగత ప్రయోజనాలు కలిగితే లేదా అతను లేదా అమె యూనివెర్సల్ ఆస్తి, సమాచారంలేదా స్థితులు ఉపయోగం ద్వారా లభించే కార్పరేట్ లేదా వ్యాపార అవకాశాలను ముందస్తు అనుమతి లేకుండా ఉపయోగించుకుంటే, విరుద్ధ పరిస్థితి కలగవచ్చు. ఒక వ్యక్తి తన విధి నిర్వహణకు ఆటంకం కలిగించే విధముగా లేదా దానికి విరుద్ధమైన వ్యక్తిగత వ్యాపార ఆసక్తులు కలిగియుంటే లేదా యూనివెర్సల్ లో ఇతర ఆసక్తులు కలిగి ఉన్నా, విరుద్ధాలు తలెత్తవచ్చు. విరుద్ధాలు లేకుండా చూసుకోవడం ముఖ్యము అలాగే కనీసం విరుద్ధలు ఉన్నట్లు అనిపించడం కూడా ఉండరాదు.

యూనివెర్సల్ తన ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లనుండి విశ్వాసాన్ని కోరుకుంటుంది మరియు అట్టి విశ్వాసం పరస్పర విరుద్ధ ఆసక్తులలేకుండా ఉండాలి.

ప్రతి ఉద్యోగి, అధికారి, డైరెక్టర్ లేదా అతని/అమె సమీప కుటుంబ సభ్యులు యూనివెర్సల్ యొక్క ఉన్నత ఆసక్తులకు విరుద్ధంగా ఎటువంటి చర్యలలోను పాల్పడరాదు.

పరస్పర విరుద్ధ ఆసక్తుల గురించి మరింత సమాచారం కొరకు దయచేసి యూనివెర్సల్ యొక్క **పరస్పర విరుద్ధ ఆసక్తుల గురించి విధాన ప్రకటన** చూడండి.

## సమాచారం మరియు ఆస్తులను రక్షించడం

అందరు ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు యూనివెర్సల్ ఆస్తులను తప్పక రక్షించాలి మరియు వాటిని సమర్ధవంతంగా వినియోగించాలి. దొంగతనం, నిర్లక్ష్యం, మరియు వృధా చేయడం మన లాభాల పై నేరుగా ప్రభావాలు చూపుతాయి మరియు ఇతరులు మన పై పెట్టిన విశ్వాసాన్ని బంగపరుస్తాయి. అన్ని సమయాలలోను యూనివెర్సల్ ఆస్తులను న్యాయమైన వ్యాపార ప్రయోజనాలకే వినియోగించాలి.

అంతే కాకుండా, మనం చాలా సార్లు గోప్యమైన లేదా యూనివెర్సల్ కు ప్రొప్రైటరీ అయిన సమాచారంతో పనిచేస్తూ ఉంటాం. వీటిలో కొంత సమాచారం యూనివెర్సల్ యొక్క స్వంత కార్యకలాపాలల నుండి వస్తయి, అనగా పరిశోధనలు, కార్యనిర్వహణ మెరుగుదలలు, మరియు సాధారణ వ్యాపర ప్రక్రియల నుండి వస్తాయి. ఇతర సమాచారాలు మన కస్టమర్లు, సప్లయర్లు,లేదా మనం వ్యాపారం చేస్తున్న ఇతర మూడవ పక్షాలనుండి రావచ్చు. ఈ సమాచారం వారికి గోప్యమైనది మరియు ఇది మనతో వ్యాపారం కొరకు మనకు ఇవ్వబడినది. కొందరు కస్టమర్లు గోప్యత ఒప్పందాల పై మనకు సమాచారం ఇస్తుంటారు. అట్టి అన్ని గోప్యత సమాచారాలు ఖచ్చితంగా "నీడ్ టు నో" పద్ధతిలో మాత్రమే యూనివెర్సల్ లో పంచుకోబడాలి అనేది యూనివెర్సల్ విధానం. ఏయొక్క ఉద్యోగి, అధికారి లేదా డైరెక్టర్ కూడా అట్టి సమాచారాన్ని ఎంపికచేయబడిన పద్ధతిలో వెల్లడించడానికి అనుమతి లేదు, సహ ఉద్యోగులు, మిత్రులు, బంధువులు,లేదా పరిచయస్తులతో సహా. అలాగే, అట్టి సమాచారాన్ని తన అనుకూలానికి లేదా ఇతరుల ప్రయోజనాలకు ఉపయోగించరాదు. ఎట్టి పరిస్థితిలోను యూనివెర్సల్ ఉద్యుగులు, అధికారులు లేదా డైరెక్టర్లు వ్యాపార రహస్యాలను ఇతర గోప్య సమాచారాలను అనుచితంగా పొందడం గాని వెల్లడించడం గాని చేయరాదు- అవి యూనివెర్సల్ సమాచారం కావచ్చు లేదా మన మూడవ పక్షాల సమాచారం కావచ్చు.

గోప్య సమాచారానికి బౌతికంగా రక్షణ కల్పించి అవి వెల్లడించబడకుండా రక్షించాలి. ఈ విధానం పేపర్ పత్రాలకు మరియు ఎలెక్ట్రానికల్ గా నిల్వ చేసిన లేదా పంపిన సమాచారానికి వర్తిస్తుంది. యూనివెర్సల్ వ్యాపారంలో మన కస్టమర్లకు చాలా ముఖ్యమైన ఉత్పత్తులు మరియు సేవలను మనం అందిస్తూ ఉన్నాం, పొందుతూ ఉన్నాం. మన కస్టమర్లు మనకు ఇచ్చే సమాచారం వారికి సరియైన ఉత్పత్తి లేదాసేవను అందించడానికి యూనివెర్సల్ కు సహకరిస్తుంది. ఎట్టి పరిస్థితిలోను యూనివెర్సల్ ఉద్యుగులు, అధికారులు లేదా డైరెక్టర్లు ఇతరుల వ్యాపార రహస్యాలను లేదా గోప్య సమాచారాలను అనుచితంగా పొందడం గాని ఉపయోగించడం గాని వెల్లడించడం గాని చేయరాదు. మన వ్యాపార భాగస్వాములు మన పై విశ్వాసం ఉంచి మనకు గోప్య సమాచారాన్ని ఇస్తారు, మనం ఆ విశ్వాసాన్ని తగినవిధంగా ఆ సమాచారాన్ని ఎల్లప్పుడూ రక్షించాలి.

గోప్య సమాచారం గురించిన యూనివెర్సల్ విధానాలు పూర్వ ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లకు వర్తిస్తాయి. యూనివెర్సల్

## Q&A పరస్పర విరుద్ధ ఆసక్తులు

**Q** యూనివెర్సల్ యొక్క ఒక్క కస్టమర్ల స్టాక్ ను కొనాలని అనుకుంటున్నాను. ఆ కస్టమర్ తమ సెక్యూరిటీస్ లను న్యూ యార్క్ స్టాక్ ఎక్స్ చేంజ్ లో లిస్ట్ చేస్తున్నారు. నేను ఒక సేల్స్ పర్సన్ కనుక, ఈ కస్టమర్ కు నేను పొగాకు అమ్ముతున్నాను. ఈ కస్టమర్ గురించి బహిరంగంగా అందుబాటులో లేని ఏ సమాచారామూ నా వద్ద లేదు అని అనుకుంటే, వారి స్టాక్ ను నేను కొనడం సరియైనదేనా?

**A** ఈ విషయంలో, మీకు ఈ నియమావళి యొక్క "ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఉండరాదు" అనే విభాగంలో సొచించిన సమస్యలు మీకు వర్తించవు. కాని ఇక్కడ మరిక సమస్య ఉండవచ్చు. ఇక్కడ పరస్పర విరుద్ధ ఆసక్తుల అంశం రావచ్చు, అంటే మీరు ఎంత స్టాక్ కొనాలనుకుంటున్నారో అనే విశయంతో సహా, ఈ అంశం మీ పరిస్థితిని పై ఆధారపడుతుంది. ఉదాహరణకు, మీరు వారి స్టాక్ భారీ మొత్తం కొనాలనుకుంటే, అది పరస్పర విరుద్ధ ఆసక్తుల ఉన్నట్లు కనబడవచ్చు ఎందుకంటే మీరు ఇతర కస్టమర్లకంటే మీరు పెట్టుబడి పెట్టిన కస్టమర్ కు అనుకూలంగా వ్యవహరించేలా కనబడవచ్చు. మీరు మంచి ఉద్దేశంతోనే పొగాకు విక్రయించినా, మీ విధి నిర్వహణలో మీ వ్యక్తిగత అర్ధిక ఆసక్తులు మీ నిర్ణయాలను ప్రభావితం చేసినట్లు కనబడవచ్చు. కస్టమర్ స్టాక్ లో భారీ మొత్తం పెట్టుబడి పెట్టే ముందు మీరు సలహా కోసం యూనివెర్సల్ న్యాయ విభాగమును సంప్రదించాలి.

లో పనిచేసేతున్న అందరు ఈ విధానాలను పాటించడం ముఖ్యము, అలాగే వారు యూనివెర్సల్ కుతుంబాన్ని వదిలి వెళ్ళినప్పుడు, వారు యూనివెర్సల్ కు ఇచ్చిన మాట మీద నిలబడి ఉండాలి, వాటిని గౌరవించాలి, మరియు యూనివెర్సల్ లో వారికి లభించిన గోప్య సమాచారాన్ని వెల్లడించడం గాని దుర్వినియోగం చేయడం గాని చేయరాదు యూనివెర్సల్ యొక్క బౌతిక ఆస్తుల మాధిరిగా గోప సమాచారము కూడా యూనివెర్సల్ కు చాలా విలువైనది మరియు వాటిని అలాగే పరిగణించాలి.

చివరిగా, రికార్డులు మరియు ఇతర సమాచారాలను అట్టిపెట్టుకోవడం మరియు పారవేయడంలో అందరు యూనివెర్సల్ ఉద్యోగులు, అధికారులు మరియు డైరెక్టర్లు వర్తించే అన్ని చట్టాలను యూనివెర్సల్ విధానాలను తప్పక పాటించాలి. కొన్ని చట్టాలు మరియు యూనివెర్సల్ విధానాల ప్రకారం కంపెనీలు నిర్దిష్ట కాలానికి రికార్డులను అట్టిపెట్టుకోవాలి. ఆ కాలం వరకు మీరు రికార్డులను అట్టిపెట్టుకోవడం చాలా ముఖ్యము మరియు అట్టి సమాచారమును పారవేయాలని అనుకున్నప్పుడు, అలా పారవేయడం వర్తించే చట్టాలను యూనివెర్సల్ విధానాలను ఉల్లంఘించదని నిర్ధారించుకోవాలి. రికార్డులు మరియు ఇతర సమాచారం గురించి మీకు ఏదైనా ప్రశ ఉంటే, యూనివెర్సల్ న్యాయ విభాగమును సంప్రదించండి.

## నివేదించడం; పుస్తకాలు మరియు రికార్డులు; అకౌంటింగ్ కంట్రోల్స్

యూనివెర్సల్ కార్పరేషన్ కు యూనివెర్సల్ కుటుంబానికి చెందిన అందరు సభ్యుల నుండి సమాచారం అవసరమువుతాయి ఎందుకంటే అవి ప్రభుత్వ సంస్థలు,. మన షేర్‌హోల్డర్లు మరియు పెట్టుబడి పెట్టే ప్రజలకు ఇవ్వవలసి ఉంటుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజస్ కమిషన్ మరియు ఇతర నియంత్రణ సంస్థలు మరియు యూనివెర్సల్ బహిరంగంగా చేశే ప్రకటనల కొరకు ఎల్లప్పుడు సంపూర్ణ, న్యాయమైన, ఖచ్చితమైన సమాయానికి అర్ధమయ్యే విధంగా నివేదికలు పత్రాలు సమర్పించాలి. యూనివెర్సల్ కుటుంబానికి చెందిన కంపెనీలు పుస్తకాలను, రికార్డులను, అకౌంట్స్ లను ఖచ్చితంగాను, న్యాయంగాను మరియు వివరంగాను నిర్వహించాలి.

యూనివెర్సల్ ఆస్తుల లావాదేవీలలోను అలాగే వ్యవహరించాలి. అధనంగా, యూనివెర్సల్ కుటుంబానికి తగు అంతర్గత అకౌంటింగ్ కంట్రోల్స్ ను సృష్టించి నిర్వహించి ఈ క్రింద అంశాలును నిర్ధారించుకోవాలి:

- యాజమాన్యం యొక్క సాధారణ లేదా విశేష ఆమోదాలకు అనుగుణంగా లావాదేవీలు జరపబడుతున్నాయి;
- ఆర్థిక ప్రకటనల తయారీకి అవసరమయ్యే విధంగా లావాదేవీలు నమోదు చేయబడుతున్నాయి మరియు అవి సాధారణ అకౌంటింగ్ సూత్రాలకు లేదా ఇతర వర్తించే నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయి మరియు ఆస్తుల లెక్కింపుకు అనుగుణంగా ఉన్నాయి;
- ఆస్తులకు ప్రాప్తి యాజమాన్యం యొక్క సాధారణ లేదా విశేష ఆమోదాలకు అనుగుణంగా మాత్రమే అనుమతించబడ్డాయి; మరియు
- నమోదు చేయబడిన ఆస్తుల లెక్కింపు ప్రస్తుత అస్తులతో తరచూ సరిచూడబడి ఏవైనా తేడాలు ఉంటే వాటికి సముచిత చర్య తీసుకోవడం.

యూనివెర్సల్ ఈ క్రింద వాటిని ఖచ్చితంగా నిషేధిస్తుంది:

- యూనివెర్సల్ కుటుంబానికి చెందిన ఏ కంపెని లేదా వ్యాపారం యొక్క పుస్తకాలలోను ఎటువంటి అసత్య, కృత్రిమ లేదా అభద్దపు ఎంట్రీలు ఏ కారణం చేతనైనా చేయరాదు.
- యూనివెర్సల్ తరఫున చేశే ఏ చెల్లింపైనా అక్కడ పేర్కొన్న ఉద్దేశానికి కాకుండా వేరే ఏ కారణానికైనా ఉపయోగించరాదు లేదా ఆమోదించరాదు.
- యూనివెర్సల్ కుటుంబం లో ఏ ఉద్దేశానికైనా ఎటువంటి వెల్లడించని లేదా నమోదు చెయని నిధులు, ఖాతా లేదా ఆస్తి ఏర్పరఛ్రాదు.
- మన ఆర్థిక నివేదికలు తప్పుదారి పట్టించేలా మన స్వతంత్ర రెగిస్టర్డ్ పబ్లిక్ అకౌంటింగ్ సంస్థను ప్రత్యక్షంగానో పరోక్షంగానో మోసపూరితంగా బలవంతపెట్టడం, దుర్వినియోగం చేయడం, లేదా తప్పుదారి పట్టించే ఏ చర్యలను తీసుకోరాదు.

ప్రజలు యూనివెర్సల్ పై విశ్వాసాన్ని ఉంచి మనం అందించే సమాచారాన్ని ఖచ్చితమని న్యాయమైనదని అనుకొని స్వీకరిస్తారు. ఈ విధానాలు ప్రజల యొక్క ఆ విశ్వాసాన్ని కాపాడడానికి సహాయం చేస్తాయి.

యూనివెర్సల్ లో మేము మా అతిముఖ్యమైన వ్యాపర సంపదను రక్షించడాంకి కృషి చేస్తూ ఉన్నాం: నిజాయతి సమగ్రత. ఆ కృషిఇలో మీది ఒక ముఖ్య పాత్ర. మీరు ఈ ప్రవర్తనా నియమావళిని చదివి అర్ధం చేసుకోవాలి. మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, వెంటనే మీరు సహాయం పొందాలి. ఏదైనా తప్పు మీకు కనిపిస్తే, తప్పక మీరు నిలదీయాలి. మన లక్ష్యాలను మనం చేరుకోవాలంటే, మనమందరం కలిసి కృషి చేయాలి. మేము మిమ్మల్నే నమ్ముకున్నాం.

Universal
UNIVERSAL CORPORATE COMPLIANCE



# అనుబంధం: టోల్-ఫ్రీ నెంబర్ జాబితా

ఫోన్ ద్వారా మీ దేశం యొక్క టోల్-ఫ్రీ సెర్వీస్ సెంబర్ ను డయల్ చేయండి. అడిగినప్పుడు (866) 292 5224 డయల్ చేయండి. ఈ సెంబరుకు ముందు "1" ని డయల్ చేయాలి.

మీ దేశానికి టోల్-ఫ్రీ నెంబర్ ఇవ్వకపోతే, దయచేసి నేరుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లోని అనుసరణ హాట్ లైన్ కు డయల్ చేయండి +1 866 292 5224.

తాజా జాబితా కొరకు దయచేసి ఈ లింక్ ని సందర్శించండి: *https://www.universalcorp.com/compliance.*

**డైరెక్ట్ డయల్**

బయటి లైన్ నుంచి నేరుగా మీ లొకేషన్ కు డయల్ చేయండి:

| | |
|---|---|
| బ్రెజిల్ | 0800 000 2357 |
| కెనడా | 1-866-292-5224 |
| డొమినికన్ రిపబ్లిక్ | 1 829-956-2356 |
| ఇండోనేషియా | 021 50918301 |
| మలావి | +1 503-748-0657 |
| మెక్సికో | 8008800735 |
| మొజాంబిక్ | +1 7707431833 |
| మొజాంబిక్ | +1-503-748-0657 |
| పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా | 4006612656 |
| ఫిలిప్పీన్స్ | 1800 1 322 0347 |
| సంయుక్త రాష్ట్రాలు | 1-866-292-5224 |
| జింబాబ్వే | +1-503-748-0657 |

మీ దేశం ఈ జాబితాలో లేకపోతే, అదనపు టెలిఫోన్ యాక్సస్ కోడ్స్ కొరకు దయచేసి, www.universalcorp.com/compliance ని సందర్శించండి.

**AT&T Direct డయల్ యాక్సెస్®**

1. బయటి లైన్ నుంచి మీ లొకేషన్ కోసం AT&T డైరెక్ట్ డయల్ యాక్సెస్® కు డయల్ చేయండి:

| | |
|---|---|
| బల్గేరియా | 00-800-0010 |
| ఈక్వెడార్ | 1-800-225-528 |
| జర్మనీ | 0-800-225-5288 |
| గ్రీసు | 00-800-1311 |
| గ్వాటిమాల | 999-9190 |
| హంగేరి | 06-800-011-11 |
| భారతదేశం | 000-117 |
| ఇటలీ | 800-172-444 |
| నెదర్లాండ్స్ | 0800-022-9111 |
| ఉత్తర మాసిడోనియా | 0800-94288 |
| పరాగ్వే (అసన్సియన్ సిటీ మాత్రమే) | 008-11-800 |
| పోలాండ్ | 0-0-800-111-1111 |
| రష్యా | 363-2400 |
| సింగపూర్ (StarHub) | 800-001-0001 |
| సింగపూర్ (SingTel) | 800-011-1111 |
| దక్షిణ ఆఫ్రికా | 0-800-99-0123 |
| స్పెయిన్ | 900-99-0011 |
| స్విట్జర్లాండ్ | 0-800-890011 |
| టర్కీ | 0811-288-0001 |
| యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ | 8000-021 |

2. వెంటనే డయల్ 866-292-5224కు కాల్ చేయండి.
3. కాల్కు ఇంగ్లిష్లో సమాధానం వస్తుంది. మరో భాషలో మీ కాల్ ని కొనసాగించడానికి:
   1. అనువాదకుడిని అభ్యర్థించడానికి దయచేసి మీ భాషను పేర్కొనండి.
   2. అనువాదకుడిని ఏర్పాటు చేయడానికి 1–3 నిమిషాలు పట్టవచ్చు.
   3. ఈ సమయంలో దయచేసి వేచి ఉండండి.



# ప్రాంతీయ అనుసరణా బృందాలు

### ఆఫ్రికా ప్రాంతీయ అనుసరణ బృందం

Anke Coetzee
Fabio Fedetto
Wayne Kluckow
Johan Knoester
Doug Meisel
Rory Micklem

### ఆశియా ప్రాంతీయ అనుసరణ బృందం

Paul Beevor
Andrew Cuthbertson
Silvi Friestiani
Tonny Gharata
Marin Lluka
Rodney Miriyoga
Randy Nijkamp
Michee San Pascual
Bradley Peall
Martijn Schaap
Winston Uy
Padmaja Vanama
Olivia Wang
Ching Yi Tan

### డార్క్ ఎయిర్ క్యూర్డ్ ప్రాంతీయ అనుసరణ బృందం

Matthia Bialkowski
Jens Böhning
Sergio Carmo
Alex Dowler
Silviari Friestiana
Tonny Gharata
Matthias Glissmann
Julio Mantovani
Bobbi Myer
Mario Paredes
Raul Perez
Martijn Schaap
Phillip Schumacher
Juan Daniel Tinoco
Nicole Volmar
Richard Wood

### ఐరోపా ప్రాంతీయ అనుసరణ బృందం

Enrique del Campo
Giorgio Marchetti
Donatella Pontarollo

### నోకోటాబ్ ప్రాంతీయ అనుసరణ బృందం

Maria Angelova-Maillard
Richard Lopez
Nicolas Métais
Christian Rasmussen
Jonathan Wertheimer
Fiona Widmer

### దక్షిణ అమెరికా ప్రాంతీయ అనుసరణ బృందం

Fernando Brandt
Cesar A. Bünecker
Aline Butzge
Aldemir Faqui
Leonardo Flesch
Adam Fraser
Miqueline Maske
Diego Ritta


### ఉత్తర అమెరికా ప్రాంతీయ అనుసరణ బృందం

Clay Frazier
Erika Jobe
Brian Pope
John Sabatini
Andrew Torry
Ricardo Yudi

అనుసరణ మరియునిజాయతి సమగ్రత పట్ల అంకితభావం కలిగి ఉండడానికి యూనివెర్సల్ గర్విస్తుంది. యూనివెర్సల్ ప్రపంచవ్యాప్త అనుసరణ ప్రోగ్రాం గురించి మరింత సమాచారం కొరకు దయచేసి మా కార్పరేట్ వెబ్‌సైట్ లో అనుసరణ పేజీని సందర్శించండి:

*www.universalcorp.com/compliance*

Universal
UNIVERSAL CORPORATION



P.O. Box 25099
Richmond, Virginia 23260
USA

www.universalcorp.com